PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541

## రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 25 | సంచిక :17 | హైదరాబాద్ | బుధవారం 8 జనవరి 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## ధైర్యంగా న్యాయ పోరాటం చేస్తా : కేటీఆర్

**హైదరాబాద్:** రాజ్యాంగం ఇచ్చిన హక్కును వాడుకుంటానని.. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసుపై ధైర్యంగా న్యాయపోరాటం చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీరుపై ఆయన విరుచుకుపడ్డారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'దయచేసి ఎవరూ ఆగం కావొద్దు. ముఖ్యమంత్రి నోట్లో నుంచి వచ్చేవి వేదవాక్కులువు కావు. సీఎం ఆఫీస్ నుంచి వచ్చేవి లీకులు మాత్రమే భగవద్గీత సూక్తులు కావు. మేం అసెంబ్లీలో చర్చ పెట్టాలని అడిగితే.. సీఎం రేవంత్ పారిపోయిండు. నాలుగు కోట్ల ప్రజల ముందు చర్చ పెడదాం రా నాయన అంటే రాలేదు' అన్నారు.

### మొగోడివైతే జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో చర్చ పెట్టు..

'ఇప్పుడు కూడా అడుగుతున్నా. రేవంత్‌రెడ్డి మొగోడివైతే నీ జూబ్లీహిల్స్

- మిగతా 2వ పేజీలో



# కేటీఆర్‌కు షాక్
# హైకోర్టులో ఎదురుదెబ్బ

## ఫార్ములా ఈ రేస్‌పై క్వాష్ పిటిషన్ కొట్టివేత

మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)కు హైకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు మంగళవారం తుది తీర్పు వెలువరించింది. ఏసీబీ అరెస్టు చేయకుండా 10 రోజులు అమల్లో ఉండేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కేటీఆర్ లాయర్ గండ్ర మోహన్‌రావు చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది.

- సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ పిటిషన్ దాఖలు

**హైదరాబాద్:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)కు హైకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు మంగళవారం తుది తీర్పు వెలువరించింది. ఏసీబీ అరెస్టు చేయకుండా 10 రోజులు అమల్లో ఉండేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కేటీఆర్ లాయర్ గండ్ర మోహన్‌రావు చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఇలాంటి కేసుల్లో దర్యాప్తును అడ్డుకునేందుకు ఆస్కారం లేదని చెప్పింది. కేటీఆర్ వేసిన

- మిగతా 2వ పేజీలో



## మార్చి నాటికి మెట్రోల డీపీఆర్‌లు సిద్ధం చేయాలి

- శామీర్‌పేట్-మేడ్చల్ వద్ద భారీ జంక్షన్ ఏర్పాటు
- హెచ్‌జీసీఎల్ కింద రేడియల్ రోడ్లు : సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** ఫ్యూచర్‌సిటీ, శామీర్‌పేట్-మేడ్చల్ మెట్రో మార్గాల సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్) మార్చినాటికి సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటర్లపై మంగళవారం సీఎం సమీక్ష నిర్వహించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్-శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్-మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూసేకరణను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దష్టిలో ఉంచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన

- మిగతా 2వ పేజీలో




# బీజేపీ ఆఫీసుపై యూత్ కాంగ్రెస్ దాడి

## ఒకరి తలకు గాయం.. కొద్దిసేపు ఉద్రిక్తత

**సుల్తాన్‌బజార్ :** కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ నాయకుడు రమేశ్ బిదూరీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నేతలు నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంపై మంగళవారం దాడికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ఎదురుదాడికి దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయంపైకి రాళ్లు విసరగా, బీజేపీ శ్రేణులు కర్రలతో అడ్డుకొన్నారు. ఈ ఘటనలో బీజేపీకి చెందిన ఓ కార్యకర్త తలకు గాయమైంది. ఇంతలో అక్కడికి భారీ ఎత్తున చేరుకున్న పోలీసులు ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. ఈ దాడిని టీపీసీసీ తీవ్రంగా పరిగణించింది. యూత్ కాంగ్రెస్

- మిగతా 2వ పేజీలో



## మనిషి చనిపోతే 5 లక్షలు... పాడికి 50 వేలు

**అమరావతి :** ప్రకృతి విపత్తులతో ఆస్తి, పంట నష్టపోయిన బాధితులకు అందించే సాయంపై రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది ఆగస్టు, సెప్టెంబరులో భారీ వర్షాలు, వరదల సమయంలో బాధితులకు వర్తింపజేసిన నష్టపరిహారం (స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్) ప్యాకేజీని కొనసాగించింది. తాజాగా ఉత్తర్వుల ప్రకారం విపత్తుల కారణంగా మనిషి చనిపోతే రూ.5 లక్షలు, ఆవులు, గేదెల మృతి చెందితే రూ.50 వేలు, ఎద్దులకు రూ.40 వేలు, దూడలకు రూ.25 వేలు, గొర్రెలు, మేకలకు 7,500, కోడికి రూ.100 చొప్పున, పశువుల పాక దెబ్బతింటే రూ.5 వేలు ఇవ్వనున్నారు. ముంపుబారిన పడిన గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లకు రూ.10వేలు, కిరాణా షాపులు, రెస్టారెంట్లు, ఇతర దుకాణాలకు రూ.25 వేలు, రూ.40 లక్షల టర్నోవర్ ఉండే రిజిస్టర్డ్ వ్యాపారులు, ఎంఎస్ఎంఈలకు రూ.50 వేలు, రూ.40 లక్షల నుంచి రూ.కోటిన్నర వరకు టర్నోవర్ చేసే వ్యాపారులకు రూ.లక్ష, రూ.కోటిన్నర పైన టర్నోవర్ చేసే వ్యాపారులకు

- మిగతా 2వ పేజీలో



## విద్యార్థుల కోసం జీవో తెస్తాం:

### మంత్రి లోకేశ్ కీలక ప్రకటన..

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ అంతటా అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతోందని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అమరావతే రాజధానిగా ఉంటూ అభివృద్ధి మాత్రం రాష్ట్రం మ్నొత్తం చేయాలన్నదే ఏపీ ప్రభుత్వ విధానమని ఆయన చెప్పారు. విజయవాడ లబ్బీపేటలో నిర్వహించిన పాలిటెక్ ఫెస్ట్ 2024-25లో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన 24 స్టాళ్లను ఆయన సందర్శించారు. స్టాళ్లు పెట్టిన విద్యార్థులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. వినూత్న ప్రయోగాలు చేసిన విద్యార్థులను అభినందించి పలు సూచనలు చేశారు. గెలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం మంత్రి లోకేశ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి

- మిగతా 2వ పేజీలో



## టిబెట్‌లో భారీ భూకంపం..


53కు చేరిన మృతుల సంఖ్య..

భారత్‌లోనూ ప్రకంపనలు..

3

## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదిలీ..!

'సుప్రీం' కొలీజియం సిఫారసు



3




## మారిన ఎడారి దేశ ముఖచిత్రం..! వర్షాలతో సౌదీ అరేబియా విలవిల..!

# కేటీఆర్‌కు షాక్
# హైకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

క్వాష్ పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ కె.లక్ష్మణ్ కొట్టివేస్తూ కీలక తీర్పు వెలువరించారు. దీనిపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది.



## అన్నీ దర్యాప్తులో తేలాల్సివుంది

'ఫార్ములా ఈ రేస్ నిర్వహణ ఎవరి ప్రయోజనాల కోసం నిర్వహించారు. హైదరాబాద్ సిటీ కోసమా? మరో వ్యక్తి కోసమా? ఫార్ములా ఈ రేస్ పేరుతో చెల్లింపులు చేసినట్టు చెబుతున్న సొమ్ము తరలింపు ఎక్కడికి వెళ్లింది? ఎవరికి చేరింది? మళ్లీ నిర్ణయం తీసుకున్న కేటీఆర్‌కు వచ్చిందా? అభియోగాల్లో నిజమెంత? ఇవన్నీ ఏసీబీ దర్యాప్తులో తేలాల్సి వుంది. ఎస్ జెన్‌ను రక్షించడానికే ప్రభుత్వ సొమ్ము చెల్లింపులు చేశారా?. రూ.54.88 కోట్లు ప్రభుత్వ నిధులు తరలి వెళ్లింది వాస్తవమే. రూల్స్ ఉల్లంఘించి చెల్లింపులు జరిగాయా లేదా? సీజన్ 9 నిర్వహించిన స్పాన్సర్స్ సీజన్ 10 నిర్వహించే ముందు ఎందుకు తప్పుకున్నారు? అప్పటికప్పుడు ఆ బాధ్యతలను హెచ్ఎండీఏ ఎందుకు తీసుకున్నది? మున్సిపల్ శాఖ ఆధీనంలోనే హెచ్ఎండీఏ ఉంది. ఆ శాఖ మంత్రిగా నిందితుడైన పిటిషనర్ ఆనాడు ఉన్నారు. మంత్రిగా కేటీఆర్ తీసుకున్న నిర్ణయం కారణంగానే ఇవన్నీ జరిగాయా లేదా? పిటిషనర్ చెబుతున్నట్టుగా నిధులు బ్యాంక్ ద్వారానే వెళితే, అవి ఎక్కడికి వెళ్లాయి. ఎవరికి చేరాయి. చేరిన వాళ్ల నుంచి తిరిగి మరెవరికి వెళ్లాయి. మోసం ఎక్కడ జరిగింది. అసలు మోసం జరిగిందా? లేదా? ఒప్పందం కంటే ముందే చెల్లింపులు జరిగాయా? లేదా? ఇవన్నీ కేసు దర్యాప్తులో తేలాల్సివుంది. కాబట్టి ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలన్న కేటీఆర్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నాం. కోర్టులు అసాధారణ పరిస్థితుల్లోనే ఎఫ్ఐఆర్‌లను కొట్టేస్తాయి. దర్యాప్తు ఏకపక్షంగా, చట్ట వ్యతిరేకంగా జరిగిందనే నిర్ధారణకు వచ్చినప్పుడు మాత్రమే ఎఫ్ఐఆర్‌లను కొట్టేస్తాయి. ఈ కేసులో దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. డిసెంబర్ 18న ఫార్ములా ఈ రేసింగ్‌పై ఫిర్యాదు అందింది. ఆ తర్వాత రోజు ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ వెంటనే అంటే డిసెంబర్ 20న కేటీఆర్ హైకోర్టుకు వచ్చేశారు. దర్యాప్తు సంస్థకు విచారణ చేసేందుకు కనీస గడువు ఇవ్వాలి. ఇక్కడ అలా జరగలేదు. పైగా కేసులోని అభియోగాలన్నీ తీవ్రమైనవి. ఉన్నతాధికారి దానకిషోర్ ఉన్నత స్థాయిలోని వాళ్లపై ఫిర్యాదు చేశారు. సాధారణ వ్యక్తులపై అభియోగాలు కాదన్న విషయాన్ని తీవ్రంగా పరిగణించాలి. ఇలాంటి అభియోగాలు ఉన్న కేసుల్లో ఎఫ్ఐఆర్‌లను కొట్టేయడానికి అధికారం అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే కోర్టులకు ఉంటుంది. ఇక్కడ అలాంటి పరిస్థితులేమీ లేవు. పైగా, విదేశీ కంపెనీలకు ఆర్థిక శాఖ, క్యాబినెట్ అనుమతులు లేకుండానే నిధుల చెల్లింపులు జరిగి పోయాయి. ఇలాంటి ఆరోపణలపై పూర్తి స్థాయిలో ఏసీబీ దర్యాప్తు జరగాల్సిందే. దీనిని అడ్డుకోవాలన్న పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నాం' అని జస్టిస్ లక్ష్మణ్ తీర్పులో పేర్కొన్నారు.

## సెక్షన్లు ఏవీ కేటీఆర్‌కు వర్తించవు :దవే

కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ లాయర్ సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు ఎఫ్ఐఆర్‌కు వర్తించవన్నారు. ఫార్ములా–ఈ కార్ల రేస్ నిర్వహణ ఒప్పందంపై పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సంతకం చేశారని తెలిపారు. ఆ శాఖకు మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితునిగా చేర్చడం తగదన్నారు. ఒప్పందంలో లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేయాల్సింది అధికారులేగానీ మంత్రిగా పిటిషనర్ కాదన్నారు. కేటీఆర్ ఎక్కడా లబ్ది పొందలేదని స్పష్టం చేశారు. అవినీతి జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా ఆధారాలు చూపించలేదని వాదించారు.

## ఒప్పందానికి ముందే చెల్లింపులు : ఏజీ సుదర్శన్‌రెడ్డి

'ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి 2023లో రెండో ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందే చెల్లింపులు జరిగాయి. ఒప్పందాలు జరుగుతాయని ముందుగానే ఊహించి చెల్లింపులు చేశారు. ఇది అవినీతి కిందకే వస్తుంది. ఇందుకు ప్రాథమిక ఆధారాలున్నాయి. ఫస్ట్ అగ్రిమెంట్ 2022 అక్టోబర్ 5న జరగ్గా 2023 అక్టోబరు 27న రద్దయింది. ఆ తర్వాత 2023 అక్టోబర్ 30న రెండో ఒప్పందం జరిగింది. రెండో ఒప్పందానికి ముందే.. అంటే 2023 అక్టోబర్ 3, 11 తేదీల్లో రెండు విడతలుగా రూ.54.88 కోట్లు హెచ్ఎండీఏ సాధారణ నిధుల నుంచి చెల్లింపులు చేసేసింది. ఆనాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ఆధీనంలోనే హెచ్ఎండీఏ ఉంది. మున్సిపల్ మంత్రిగా పిటిషనర్ కేటీఆర్ ఉన్నారు. పిటిషనర్ చెప్పిన కారణంగానే ఆర్థిక శాఖ అనుమతి కూడా లేకుండా నగదు చెల్లింపులు జరిగాయి. చట్ట ప్రకారం రూ.10 కోట్లకు మించి చెల్లింపులు జరపాలంటే ప్రభుత్వం నుంచి హెచ్ఎండీఏ అనుమతి పొందాలన్న నిబంధనను కూడా అమలు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత మొత్తం చెల్లించాలంటే ఆర్థిక శాఖ నుంచి పర్మిషన్ పొందాలి. ఈ నిబంధనను గాలికి వదిలేసి చెల్లింపులు చేసేలా పిటిషనర్ మంత్రి హౌదాలో అధికారులకు ఉత్తర్వులు ఇచ్చారు. పది కోట్లకు మించి విదేశీ సంస్థలకు నిధులు పంపాలంటే రిజర్వు బ్యాంకు అనుమతి పొందాలన్న నిబంధనను గాలికి వదిలేశారు. ఐఓబీ ద్వారా నేరుగా విదేశీ సంస్థలకు సొమ్ము చెల్లింపులు కూడా చట్ట వ్యతిరేకం. విదేశీ సంస్థకు నగదు చెల్లించిన ఫలితంగా ఇన్‌కంట్యాక్స్ కింద రూ.14 కోట్లు అదనపు భారం పడింది. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి ఏమీ లాభాలు రాలేదు. స్పాన్సర్లకే లాభాలొచ్చాయి. నిందితుల జాబితాలో ఫార్ములా ఈ సంస్థను ఎందుకు చేర్చలేదని పిటిషనర్ ప్రశ్నించడం ద్వారా కేసు నుంచి ఏదో ఒక విధంగా తప్పించుకునే తాపత్రయమే అది. అవినీతి ఎక్కడ జరిగిందో ఒక నిర్ణయానికి వచ్చాక కేసు నమోదు జరిగింది. దర్యాప్తులో తేలే అంశాల ఆధారంగా అవసరమైతే ఇతరులను కూడా నిందితులుగా చేర్చేందుకు చట్టంలో వెసులుబాటు ఉంది. ఫార్ములా ఈ రేసుకు చెందిన కంపెనీ ఇంగ్లండ్‌కు చెందినది. అన్ని అంశాలను పరిశీలించాకే కేసు నమోదు చేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. అందుకే ఎఫ్ఐఆర్ నమోదుకు కొంత జాప్యం జరిగింది. ఎఫ్ఐఆర్ ఏమీ ఎన్‌సైక్లోపీడియా కాదు. కాబోదు. రాజకీయ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలతో కేసు నమోదు చేశామని పిటిషనర్ వాదించడమే రాజకీయం. ఫిర్యాదుపై ప్రాథమిక విచారణ జరిగింది. అక్టోబరు 18న దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందింది. గవర్నర్‌కు కూడా సమాచారం ఇచ్చి పిటిషనర్‌పై విచారణ చేపట్టేందుకు డిసెంబర్ 17న గవర్నర్ నుంచి పర్మిషన్ కూడా వచ్చింది. కేసు ప్రాథమిక దర్యాప్తు కూడా ప్రారంభించకుండానే కేసును క్వాష్ చేయాలని పిటిషనర్ కోర్టుకు రావడమే విడ్డూరం' అని ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదించారు.



# ధైర్యంగా న్యాయ పోరాటం చేస్తా : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ప్యాలెస్‌లో చర్చపెట్టు. టీవీల్లో లైవ్ పెడితే నేను వస్తా. ఎవరెందో ప్రజలు చూడనివ్వండి. ఆ తర్వాత ఏసీబీని పంపుతవా..? ఈడీని పంపుతవా? ఇంకోటి పంపుతవా? దానికి కూడా హాజరవుతాను. నాకు అభ్యంతరం లేదు. కానీ, నేను తప్పు చేయలేదు. అనాపైస అవినీతి చేయలేదు. కాబట్టి ఆ ధైర్యంతోనే న్యాయస్థానాల్లో న్యాయపోరాటం చేస్తాను. ఉదయం నుంచి మా నాయకులు వందలాది మంది నియోజకవర్గాల నుంచి వచ్చారు. వారందరికీ ధన్యవాదాలు. వారందరికీ ఒకటే చెప్పాను. వాటిని పట్టించుకోవద్దని చెప్పాను. వాళ్ల ఇంట్రెస్ట్ ఫార్ములా–ఈ. మా ఇంట్రెస్ట్ ఫార్మర్. మేం రైతు భరోసా గురించే మాట్లాడుతాం. డైవర్షన్ కోసం ఏం చేస్తున్నవో మాక తెలుసు. నీకు తెలిసిందే డిస్ట్రక్షన్, డిట్రాక్షన్, డిసెప్షన్ మాత్రమే తెలుసు. విధ్వంసం, అటెన్షన్ డైవర్షన్, మోసం కాంగ్రెస్ నైజం' అని ధ్వజమెత్తారు.

## రైతులు ఎదురుచూస్తున్నరు..

'ఇవాళ రైతులు 70లక్షల మంది రైతులు మాకు రైతు భరోసా అని ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ సార్ 12 సార్లు రైతుబంధు ఇచ్చారు. చిట్టినాయుడు ఒకసారి కూడా ఇవ్వలేదు. ఈ సారైనా ఇస్తారా? మాట నిలుపుకుంటడా అని తెలంగాణ రైతులు కండ్లుకాయలు కాసేటట్టుగా చూస్తున్నారు. వాళ్లకు న్యాయం జరిగేందుకు కొట్లాడాలని మా నాయకులకు చెప్పాను. నా గురించి మరిచిపోండి.. న్యాయపోరాటం చేస్తానని చెప్పాను. నేను తప్పు చేయలేదు. ఆయన నన్ను ఏం చేయలేడు. ఆయన ఎన్ని రకాలుగా కక్ష్య సాధింపు ప్రయత్నాలు చేసినా ఏం సాధించలేడు.. శోధించలేడు. మీరు రైతుల సబ్జెక్టుపై మాత్రమే మాట్లాడండి అని ప్రతి నాయకుడికి చెప్పాను. పార్టీ నిర్మాణంపై, ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం ఫెయిల్ అయిన విధానంపై దృష్టి పెట్టండి అని చెప్పాను. అటెన్షన్ డైవర్షన్ గేమ్ ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతుందో.. ఆ కాంగ్రెస్ పార్టీని, చిట్టినాయుడి పూర్తిస్థాయిలో బండారాన్ని బయటపెట్టి బజారులో ప్రజల ముందు ఎండగట్టండి. ఆడబిడ్డలకు ఇస్తానన్న రూ.2500, రూ.4వేల పెన్షన్‌పై నిలదీద్దాం.. ఆ దిశగా కార్యాచరణ చేద్దాం తప్పా.. పొరపాటు కూడా ఈ కేసు విషయంలో మీడియా హడావుడి.. చిట్టినాయుడి లీకులకు ఆగం కావొద్దు' అన్నారు.

## మీడియా ఫ్యాక్ట్ చెక్ చేసుకోవాలి..

'చానెల్స్ బాధను అర్థం చేసుకోగలుగుతాను. ప్రతి నిమిషం కొత్తదనం కావాలి. మీ బాధను అర్థం చేసుకుంటాను.. అది మీ తప్పు కాదు. కాకపోతే ఈ కేసు విషయంలో చూపే ఆసక్తిని రైతులు, హైడ్రా బాధితులపై చూపించండి. సంవత్సరం తర్వాత అటెన్షన్ డైవర్షన్ కోసం పడుతున్న పాట్లు.. అప్పుడప్పుడు వాళ్లు చేస్తున్న ఫీట్లు.. ఆత్మహత్యలు చేసుకుంటున్న ఆటో డ్రైవర్లు, చనిపోతున్న నేతలు, గురుకుల పాఠశాల అధ్వాన్న పరిస్థితిపై దృష్టి సారించాలని కోరుతున్నాను. న్యాయపరంగా, చట్టపరంగా భారతపౌరుడిగా.. రాజ్యాంగం నాకు ఇచ్చిన హక్కును.. రాజ్యాంగం అంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం.. అనుముల రాజ్యాంగం కాదు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇచ్చిన హక్కును విధిగా వాడుకుంటాను. ఎన్ని న్యాయస్థానాలకు పోవాలో పోతాను. మంత్రులకు ఏం కడుపునొప్పో నాకు అర్థం అవుతలేదు. నాకు భారత న్యాయవ్యవస్థపై ఉంది. వందకు వందశాతం ధర్మం గెలుస్తుంది. నిజం నిలకడమీద తేలుతుంది. నిజం కడప దాటే వరకు.. అబద్ధం ఊరంతా తిరుగుతుందని చెబుతారు. పొద్దున నుంచి కాంగ్రెస్ వాళ్ల అబద్ధాలు తిరుగుతున్నయ్. మీడియా నిజానిజాలను చూపించాలి' అని కోరారు.

# మార్చి నాటికి మెట్రోల డీపీఆర్‌లు సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడ్చల్ ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. శామీర్‌పేట్–మేడ్చల్ మెట్రోలు ఒకేచోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలనీ, అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా భారీ జంక్షన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతిపనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలతో ఆ జంక్షన్‌ను అభివద్ధి చేయాలన్నారు. జంక్షన్‌కు పూర్తి ప్రణాళికను తయారు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని చెప్పారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, పురపాలక.. పట్టణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆఫీసుపై యూత్ కాంగ్రెస్ దాడి

(మొదటి పేజీ తరువాయి)

నేతలు ఇలా మరో రాజకీయ పార్టీ కార్యాలయంపైకి వెళ్లడం సరైంది కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఈ దాడిని బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు. దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు.

# మనిషి చనిపోతే 5 లక్షలు...

(మొదటి పేజీ తరువాయి)

రూ.లక్షన్నర ఇవ్వనున్నారు. ద్విచక్ర వాహనానికి రూ.3 వేలు, ఆటోలకు రూ.10 వేలు, తోపుడు బండ్లకు రూ.20 వేలు, చేనేతలకు రూ.25 వేలు, చేనేతల ముడిసరుకు నష్టానికి రూ.10 వేలు, చేపల వల పాడైతే రూ.3 వేలు, వల పూర్తిగా దెబ్బతింటే రూ.10 వేలు, నాన్‌మోటరైజ్డ్ బోటు పూర్తిగా దెబ్బతింటే రూ.20 వేలు, మోటరైజ్డ్ బోటు పూర్తిగా దెబ్బతింటే రూ.25 వేలు, చేపల చెరువుల రిపేర్లకు హెక్టారుకు రూ.18 వేలు, పట్టు పరిశ్రమకు రూ.25 వేలు ఇవ్వనున్నారు. హెక్టారు వరి, పత్తి, వేరుశనగ, చెరకుకు రూ.25 వేలు, రాగులు, సజ్జ, కొర్రలు, సామలు, ఆముదం, జూట్, నువ్వులు, మినుము, పెసర, కంది, సోయా, సన్‌ఫ్లవర్, పొగాకు, మొక్కజొన్నకు రూ.15 వేలు చేశారు. ఉద్యాన పంటల్లో మిర్చి హెక్టారుకు రూ.35 వేలు, టమాటా, బొప్పాయి, పుచ్చ, పూలు,నర్సరీలకు రూ.25 వేలు, పండ్ల తోటలకు రూ.35 వేలు, ఆయిల్ పామ్, కొబ్బరి చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం అందించనున్నారు.

# విద్యార్థుల కోసం జీవో తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నారా లోకేశ్ మాట్లాడుతూ.. "రాజధాని ఒకే దగ్గర ఉండి అభివృద్ధి వికేంద్రీకరణ అన్ని చోట్లా జరగాలన్నదే ప్రభుత్వ విధానం. అనంతపురం ఆటోమొబైల్ హబ్ గానూ, కర్నూల్ డ్రోన్ హబ్‌గా, కడప, చిత్తూరు జిల్లాలను ఎలక్ట్రానిక్స్ మ్యానిఫ్యాక్షరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ప్రకాశం జిల్లాలో బయోఫీల్డ్స్ అభివృద్ధి చేస్తున్నాం. విద్యా శాఖలో సంస్కరణలు తీసుకురావడం సవాల్‌గా తీసుకుని బాధ్యతలు స్వీకరించా. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ప్రతీ నగరంలో విద్యార్థుల నుంచి వినూత్న ఆలోచనలు తీసుకుంటాం. విద్యార్థులు పైలెట్ ప్రాజెక్టులు చేసే దిశగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు అనుగుణంగా పాలిటెక్నిక్ శిక్షణలో మార్పులు తెస్తాం. పాలిటెక్ ఫెస్ట్–2018 చంద్రబాబు ఆలోచనల్లో నుంచి వచ్చిన కార్యక్రమం. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో విద్యార్థుల ప్రతిభ అపారం. 1,256 ప్రాజెక్టుల్లో 200 పైచిలుకు రాష్ట్రస్థాయికి తీసుకువచ్చారు. ఏపీ ప్రభుత్వ శాఖల్లో పైలట్ ప్రాజెక్టులు చేసేలా విద్యార్థుల కోసం జీవో తెస్తాం. ఈ టెక్ ఫెస్ట్ ఇక్కడితో ఆగకూడదని" చెప్పారు.

# ఆ తల్లికి సమాధానం చెప్పే ధైర్యం ఉందా.. పవన్ కల్యాణ్‌ను నిలదీసిన రోజా

గేమ్‌ఛేంజర్ సినిమా ప్రిరిలీజ్ ఈవెంట్‌కు వెళ్లొస్తుండగా ఇద్దరు అభిమానులు మరణించించడానికి గత ప్రభుత్వమే కారణమంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా సెల్వమణి మరోసారి మండిపడ్డారు. సినిమాలను తీసి మా పిల్లల్ని చంపేస్తున్నారంటూ బాధిత తల్లి ఆవేదనతో మాట్లాడిన ఒక వీడియోను ట్విట్టర్‌లో రోజా పెట్టారు. కన్నబిడ్డను కోల్పోయిన ఈ తల్లి ఆవేదనతో అడుడుగుతున్న ప్రతి మాటకు సూటిగా సమాధానం చెప్పే ధైర్యం ఉందా అని పవన్ కల్యాణ్‌ను నిలదీశారు. ఒక్కసారి ఈ విషయంలో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. అధికారమదంతో కాకుండా మానవత్వంతో మాట్లాడాలని హితవు పలికారు. నిన్న కూడా పవన్ కల్యాణ్‌పై ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రోజా మండిపడ్డారు. మానవత్వం మరిచి నిందలు వేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాన్స్ చనిపోయి మూడు రోజులైనా వారి కుటుంబాలను పరామర్శించకపోగా చౌకబారు రాజకీయం చేయడం తగునా అని ప్రశ్నించారు. గేమ్ ఛేంజర్ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వెళ్లి ఇద్దరు అభిమానులు మణికంఠ, చరణ్ లు మరణించడం బాధాకరమని రోజా సెల్వమణి అన్నారు. తన కోసం వచ్చిన ఇద్దరు అభిమానులు చనిపోయి మూడు రోజులైనా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కనీసం పరామర్శించకపోవడం అమానవీయమని అన్నారు. తెలంగాణలో అల్లు అర్జున్, పుష్ప టీమ్ మానవత్వంతో



వ్యవహరించలేదన్న పవన్ కల్యాణ్ ఇప్పుడు తన అభిమానులు మరణించి మూడు రోజులైనా వారి ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పకపోవడం దారుణమని మండిపడ్డారు. ఆ యువకుల తల్లులు, కుటుంబాల కన్నీటి రోదన కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కన్న బిడ్డను కోల్పోయిన ఈ తల్లి ఆవేదనతో అడుగుతున్న ప్రతి మాటకి సూటిగా సమాధానం చెప్పే ధైర్యం ఉందా ఆత్మపరిశీలన చేసుకోండి! అధికారమదంతో కాకుండా మానవత్వంతో మాట్లాడండి. బాధితుల కుటుంబాలను పరామర్శించకపోగా వీరి మరణానికి గత వైసీపీ ప్రభుత్వం రోడ్డు వేయకపోవడమే కారణమని చౌకబారు రాజకీయం చేయడం తగునా అని పవన్ కల్యాణ్‌ను రోజా నిలదీశారు. ఏడు నెలలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్నది మీ ప్రభుత్వ మే కదా అని ప్రశ్నించారు.

# ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల షెడ్యూల్‌ను మంగళవారం కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఈ నెల 10వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. 17వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంటుంది. 18న నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుంది. 20వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగుతుంది. 8న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటాయి. ఢిల్లీ అసెంబ్లీలోని 70 స్థానాలతో పాటు ఉత్తరప్రదేశ్‌లోని మికిపూర్, తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్) అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు సైతం ఇదే షెడ్యూల్ ప్రకారం జరుగుతాయి. అసెంబ్లీ షెడ్యూల్ విడుదల కావడంతో ఢిల్లీలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. కాగా, ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాల్లో 58 జనరల్ స్థానాలు, మరో 12 రిజర్వ్‌డ్ స్థానాలు. ఇక్కడ మొత్తం 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారు. ఎన్నికల కోసం 13 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

## ఈవీఎంలపై ఆరోపణలు నిరాధారం: సీఈసీ

ఈవీఎంలలో చెల్లని ఓట్లకు, రిగ్గింగ్, ట్యాంపరింగ్‌కు అవకాశమే ఉండదని, ఇదే విషయాన్ని హైకోర్టులు, సుప్రీంకోర్టులు 42 సార్లు స్పష్టం చేశాయని రాజీవ్ కుమార్ తెలిపారు. ఇప్పటికి 67 వేల వీవీప్యాట్లలోని 4.5 కోట్ల స్లిప్పులను లెక్కించగా, ఒక్క ఓటు కూడా తేడా రాలేదని అన్నారు. కాగా, ఢిల్లీలో ఓట్ల తొలగింపుపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా తప్పని ఆయన పేర్కొన్నారు. భారత్‌లో త్వరలో ఓటర్ల సంఖ్య వంద కోట్లు దాటి కొత్త రికార్డును సృష్టించబోతున్నదని రాజీవ్ కుమార్ తెలిపారు.




## రిటైర్‌మెంట్ తర్వాత హిమాలయాలకు..

సీఈసీ రాజీవ్ కుమార్ ఫిబ్రవరి 18న రిటైర్ కానున్నారు. రిటైర్‌మెంట్ తర్వాత తాను నాలుగైదు నెలల పాటు హిమాలయాల్లో గడుపుతానని ఆయన చెప్పారు. హిమాలయాల్లో ఏకాంతంగా ఉంటానని, తనను తాను చదువుకుంటానని ఆయన పేర్కొన్నారు. తాను చెట్టు కింద చదువుకున్నానని, తనలాంటి పిల్లలకు చదువు చెప్తానని తెలిపారు.




## జాహ్నవి చావుకు కారణమైన పోలీస్‌పై వేటు

2023 జనవరిలో అమెరికాలోని సియాటెల్‌లో భారత విద్యార్థిని జాహ్నవి కందులను తన పెట్రోలింగ్ వాహనంతో ఢీ కొట్టిన పోలీస్ అధికారిని ఉద్యోగం నుంచి తొలగించారు. ఆ రోజు కెవిన్ దవే ఓ డ్రగ్ బానిసను పట్టుకోవడానికి గంటకు 119 కి.మీ వేగంతో తన వాహనంలో వెళ్లారు. ఆ సమయంలో ఆయన వాహనం ఢీ కొనడం వల్ల రోడ్డు దాటుతున్న జాహ్నవి కందుల 100 మీటర్ల దూరం ఎగిరి పడి మృతి చెందారు. కెవిన్ ఉద్దేశపూర్వకంగా జాహ్నవిని ఢీకొట్టకపోయినా.. అత్యంత వేగం తో నిర్లక్ష్యంగా వాహనం నడపడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరగాలని భారత్ పట్టుబడటంతో కింగ్ కౌంటీ విచారణ చేసింది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసినందుకు కెవిన్‌కు గతంలో 5 వేల డాలర్ల జరిమానా విధించింది.



## కమిషనర్లు లేకపోతే ఆర్టీఐతో ఏం ప్రయోజనం?

కేంద్రం, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్టీఐ కమిషనర్లను నియమించడంలో తీవ్ర జాప్యం చేయడంపై సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే ఆయా పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించింది. 'వీటిని త్వరగా భర్తీ చేయకపోతే ఈ సంస్థలు ఉండి ఏం ప్రయోజనం? కేవలం బ్యూరోక్రాట్లనే కమిషనర్లుగా నియమిస్తున్నారు. ఇతర రంగాల నిపుణులను ఎందుకు నియమించరు? మేం దీని గురించి మరింత మాట్లాడదలచుకోలేదు' అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. పిటిషనర్ అంజలీ భరద్వాజ్ తరపున ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ సమాచార కమిషన్లలో ఖాళీల భర్తీపై 2019లోనే సుప్రీంకోర్టు సమగ్ర ఆదేశాలిచ్చినా అవి అమలు కావడం లేదన్నారు. కోర్టు స్పందిస్తూ రెండు వారాల్లోగా కమిషనర్ల ఎంపిక కోసం జాబితా సిద్ధం చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. కమిషనర్లు లేక తెలంగాణ, త్రిపుర, జార?ండ్ సమాచార కమిషన్లు నిరుపయోగంగా మారాయని ధర్మాసనం మండిపడింది.



## 26న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీలు ప్రకటించిన రైతు సంఘాలు

డిమాండ్ల సాధనకు చేస్తున్న ఆందోళనల్లో భాగంగా ఈ నెల 26న రిపబ్లిక్ డే నాడు దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించనున్నట్టు రైతు సంఘాలు ప్రకటించాయి. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్లతో రైతు నేత డల్లేవాల్ నవంబర్ 26 నుంచి ఆమరణ దీక్ష చేస్తున్న క్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా నేతలు పంజాబ్-హర్యానా సరిహద్దు వద్ద జరిపిన ధర్నాలో ఈ ప్రకటన చేశారు. కాగా, వ్యవసాయ రంగంలో మోదీ ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద సంస్కరణలను తిరస్కరిస్తూ ఢిల్లీలోని ఎర్రకోట వద్ద వేలాది ది రైతులతో 2021లో నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీ హింసాత్మకంగా మారింది.

## అది కాంప్రమైజ్డ్ కమిషన్ ఆఫ్ ఇండియా.. ఈసీపై ఆదిత్య థాకరే కామెంట్స్




కేంద్ర ఎన్నికల సంఘంపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ నాయకుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఆదిత్య థాకరే తీవ్ర విమర్శలు చేశారు. ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యం కాదంటూ భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. ఈవీఎంల ట్యాంపరింగ్ కచ్చితంగా జరుగుతున్నదని థాకరే ఆరోపించారు. ట్యాంపరింగ్ జరగడంలేదని సీఈసీ ఏ ఆధారంతో చెబుతున్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఒక ఎక్స్‌పెరిమెంట్ చేయాలని.. ఈవీఎంలను, బ్యాలెట్ పేపర్లను పక్కపక్కన పెట్టి వాటిని ట్యాంపరింగ్ చేయవచ్చో లేదో గమనించాలని ఆదిత్య థాకరే సూచించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు చూస్తే.. అది కాంప్రమైజ్డ్ కమిషన్ ఆఫ్ ఇండియాలా కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇవాళ ఉదయం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈవీఎంల గురించి మాట్లాడారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతున్నదన్న ప్రతిపక్షాల విమర్శలను ఆయన తోసిపుచ్చారు. ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యంకాదని, ఈవీఎంల ట్యాంపరింగ్ చేయవచ్చునడానికి ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ఈవీఎంలను అనుమానించాల్సిన అవసరం లేదని చెప్పారు.

# టిబెట్‌లో భారీ భూకంపం..

## 53కు చేరిన మృతుల సంఖ్య.. భారత్‌లోనూ ప్రకంపనలు..

మంగళవారం ఉదయం నేపాల్-టిబెట్ దేశాల సరిహద్దులను భారీ భూకంపం (%ఱఎవ్ ఙుతీష్ట్రనఙుఎవ%) వణికించింది. హిమాలయ దేశాల్లో 7.1 తీవ్రతో భూకంపం సంభవించింది. ఈ ప్రకృత్తి విపత్తు కారణంగా ఇప్పటివరకు టిబెట్‌లో 53 మంది మరణించినట్టు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. 63 మంది గాయాలపాలైనట్టు తెలిపింది. మృతుల సంఖ్య, గాయపడిన వారి సంఖ్య ఇంకా పెరగవచ్చని అంచనా వేసింది. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో మంగళవారం ఉదయం 6:35 గంటలకు ఈ భారీ భూకంపం సంభవించింది టిబెట్‌లోని షిజాంగ్ ప్రాంతంలో పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంప కేంద్రమైన టిబెట్‌లో భూకంపం ధాటికి పలు ఇళు నేలమట్టమయ్యాయి. భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భారీ భూకంపం తర్వాత టిబెట్‌లో మరో రెండు సార్లు ప్రకంపనలు వచ్చాయి. వాటి తీవ్రత 4.7, 4.9గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం టిబెట్‌లో సహాయ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శిథిలాల కింద చాలా మంది ప్రజలు చిక్కుకుపోయారు. వారిని వెలికితీసేందుకు యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఈ భూకంపం ప్రభావం భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపై కూడా



పడింది. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో కూడా స్వల్ప ప్రకంపనలు చోటు చేసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. బీహార్‌లోని కొన్ని ప్రాంతాల ప్రజలు ప్రకంపనల కారణంగా ఇళ్ల నుంచి బయటకు పరిగెత్తారు. అయితే ఎక్కడా నష్టం వాటిల్లలేదు. హిమాలయ ప్రాంతాలైన నేపాల్, టిబెట్‌లలో తరచుగా భూకంపాలు సంభవిస్తాయి. 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతో సంభవించిన భారీ భూకంపం కారణంగా ఏకంగా 9 వేల మంది మరణించారు. 22 వేల మందికి పైగా గాయపడ్డారు. ఐదు లక్షల ఇళ్లకు పైగా నేలమట్టమయ్యాయి.

## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదిలీ..!

# 'సుప్రీం' కొలీజియం సిఫారసు

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే బదిలీకానున్నారు. ఆయనను బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం మంగళవారం కేంద్ర న్యాయశాఖకు సిఫారసు చేసింది. పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించాలని కోరింది. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్‌ను ఢిల్లీ హైకోర్టుకు, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధేను బాంబే హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది.



**2023 జులైలో పదోన్నతిపై వచ్చిన జస్టిస్ అలోక్ అరాధే..**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాధే గతేడాది జులైలో నియామకమయ్యారు. సీజేగా ఉన్న జస్టిస్ ఉజ్జల్ భుయాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జస్టిస్ అలోక్ అరాధేను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై తెలంగాణ హైకోర్టు సీజేగా బాధ్యతలు స్వీకరించారు. 1964 ఏప్రిల్ 13న రాయ్‌పూర్‌లో జన్మించిన జస్టిస్ అలోక్ 1988లో న్యాయవాద వృత్తిలోకి వచ్చారు. 2009 డిసెంబరు 29న మధ్యప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరి 15న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2016 సెప్టెంబరులో జమ్ము కశ్మీర్ హైకోర్టుకు బదిలీ కాగా.. 2018లో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. కర్ణాటక నుంచి తెలంగాణ హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు. తెలంగాణ హైకోర్టు నుంచి బాంబే హైకోర్టు సీజేగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

## అధికారిక బంగళా నుంచి వెళ్లగొడుతున్నారు!



తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ కేంద్రం తనకు నోటీసు ఇచ్చిందని ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ మంగళవారం వెల్లడించారు. మూడు నెలల్లో రెండవసారి తనకు కేటాయించిన నివాసాన్ని కేంద్రం రద్దు చేసిందని ఆతిశీ తెలిపారు. తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తాను ముఖ్యమంత్రి అయిన రోజున బీజేపీ తన వస్తువులను రోడ్డుపై విసిరేసిందని ఆమె చెప్పారు. తన చర్యలతో బీజేపీ తమ ఆశయాన్ని అడ్డుకోలేదన్నారు. అవసరమైతే తాను ఢిల్లీ ప్రజల ఇళ్లలో తలదాచుకుని వారి కోసం పనిచేస్తానన్నారు.

## ప్రణబ్ ముఖర్జీకి స్మారకం.. కేంద్రం నిర్ణయం..!



కీ.శే. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి రాష్ట్రీయ స్మృతి కాంప్లెక్స్‌లో స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ మంగళవారం నిర్ణయించింది. భారత్ రత్న ప్రణబ్ ముఖర్జీకి స్మారకం ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ట ముఖర్జీ ధన్యవాదాలు తెలిపారు. తమ కుటుంబం అడగకుండానే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తన హృదయాన్ని తాకిందని పేర్కొన్నారు. 'అధికారిక గౌరవం కల్పించాలని కోరవద్దని బాబా (ప్రణబ్ ముఖర్జీ) చెప్పేవారు. కానీ, అధికారిక లాంఛనాలతో నిర్వహించాలి. నా తండ్రి గౌరవార్థం స్మారకం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నందుకు నేను ధన్యురాలిని. ప్రశంసించడానికి లేదా విమర్శించడానికి బాబా అతీతుడు. కానీ ఆయన కూతురుగా నా సంతోషాన్ని వెల్లడించడానికి ఈ పదాలు సరిపోవు' అని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## బర్డ్ ఫ్లూతో అమెరికాలో తొలి మరణం

అమెరికాలో బర్డ్ ఫ్లూ ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. వైరస్ కేసులు ఉధృతంగా ఉన్న లూసియానా రాష్ట్రంలో తొలి మరణం నమోదైంది. బర్డ్ ఫ్లూ వైరస్ బారినపడ్డ 65 ఏండ్ల వ్యక్తి సోమవారం మృతి చెందాడని వైద్య అధికారులు ప్రకటించారు. గత కొద్ది రోజులుగా ఆయన శ్వాసకోశ సమస్యలతో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఇంటి వద్ద పక్షుల నుంచి ఆయనకు బర్డ్ ఫ్లూ సోకి ఉండవచ్చునని చెప్పారు. మ్యుటేషన్ చెందిన బర్డ్ ఫ్లూ వైరస్ ఆయన మృతికి కారణమైందని తెలిపారు. అమెరికాలో గత ఏడాది మార్చి నుంచి ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ బారినపడిన వారి సంఖ్య 66కు చేరుకుంది. వీళ్లలో చాలామంది పౌల్ట్రీ, డైరీల్లో పనిచేయటం ద్వారా వైరస్ బారినపడ్డారని వైద్యులు నిర్ధారించారు.




# మారిన ఎడారి దేశ ముఖచిత్రం..! వర్షాలతో సౌదీ అరేబియా విలవిల..!

సౌదీ అరేబియా అనగానే మక్కా, మదీనా, ఎడారి చిత్రాలే కళ్ల ముందు కదలాడుతాయి. కానీ, ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. మక్కా, మదీనా, జెడ్డా, గవర్నరేట్‌లోని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. వర్షాల కారణంగా వరదలు పోటెత్తడంతో భారీగా నష్టం వాటిల్లింది. బుధవారం సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. ప్రస్తుతం, వరదలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సౌదీ అరేబియాలోని మక్కా, మదీనా ముస్లింలకు పవిత్రమైన ప్రార్థనా స్థలాలు. ప్రతి సంవత్సరం హాజ్, ఉమ్రా యాత్ర కోసం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు ఆయా నగరాలకు చేరుకుంటారు. ప్రస్తుతం భారీ వర్షాలు సౌదీ అరేబియా వాతావరణాన్ని పూర్తిగా మార్చేశాయి. భారీ వర్షాల కారణంగా సౌదీలోని పలు నగరాలు నీట మునిగాయి. ముమ్ముందు కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. జాతీయ వాతావరణ కేంద్రం (%చీవీజ%) ఈ వారంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఉరుములు, తుఫానులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. భారీ వర్షం కురిసేందుకు అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రజలు ఇంట్లోనే ఉండాలని.. అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని



పరిపాలన హెచ్చరికలు చేసింది. ఎలాంటి ఘటన జరిగినా స్పందించేందుకు అత్యవసర సేవలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొంది. ఇక రాబోయే రోజుల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. సూచనలు పాటించాలని నిపుణులు సూచించారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

## ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

**ఎండపల్లి, జనవరి 07 ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామపంచాయతీ ఆవరణలో వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక మాట్లాడుతూ మానవుని అవయవాలన్నింటిలో కళ్ళు ప్రధానమైనవని, కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మానవ జ్ఞానేంద్రియాల్లో "సర్వేంద్రియానం నయనం ప్రధానం " అని ఆమె పేర్కొన్నారు. అందుకే కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలనే సదుద్దేశంతో రేకుర్తి కంటి ఆసుపత్రి ద్వారా అంబారిపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, లయన్స్ క్లబ్ ఆఫ్ రాజరాంపల్లి వారి సేవలు హర్షనీయమని అన్నారు. కాగా మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 95 మంది పరీక్షలు చేసుకోగా,55 మందికి శిబిరంలోనే రోగానికి తగిన మందులు పంపిణీ చేశారు. కాగా 45 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఐదుగురు రోగులు శస్త్ర చికిత్సకు వెళ్లలేదు. మిగిలిన 40 మంది ని ఉచిత కంటి శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సు ద్వారా తరలించారు. ఈ కార్యక్రమంలో రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎం లు కే. బుచ్చమ్మ, చంద్రకళ, ఆశా వర్కర్ లు జాడి లక్ష్మి, గుమ్మడి విజయ, లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి అధ్యక్ష, కార్యదర్శులు దుంపెటి తిరుపతి, తుమ్మల రమణారెడ్డి, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, కుంట మల్లారెడ్డి, గడ్డం నంది రెడ్డి, కే.సత్యనారాయణ రావు లతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుండాటి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల కొమురయ్య యాదవ్, జువ్వ అశోక్, కాశ సంతోష్, పాక రవీందర్, శ్రీమంతుల రాజమౌళి, పర్వతి సాయికుమార్ లతోపాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**

మండలంలోని గుండారం, కళ్ళపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వరంగల్ జిల్లా పరకాల పట్టణంలోని నేషనల్ స్టేడియంలోరాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ కరాటే కాం టెన్షన్ ఛాంపియన్ షిప్ పోటీలో గుండారం విద్యార్థులు ఎం అక్షిత గోల్డ్ మెడల్, బీ లావణ్య సిల్వర్ మెడల్, కల్ల పెల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత విద్యార్థులు అశ్విత గోల్డ్ మెడల్, బి ఆరాధ్య బ్రౌజ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవులపల్లి రజిత వైష్ణవి, శ్రీనివాస్, నంగునూరు నాగమణి,భారతి, తెలిపారు. విద్యార్థులు గోల్డ్ సిల్వర్ మెడల్ సాధించడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణికి వీరభద్రుని జాతర ఆహ్వానం సిబ్బంది

**భీమదేవరపల్లి, జనవరి 7( ప్రజాతిర్పు విలేఖరి)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి జాతర ఆహ్వాన పత్రికలు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు అందజేయడంలో భాగంగా ఆయన సతీమణి అపర్ణకు అందజేశారు మంగళవారం నాడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వగృహంలో దేవస్థానం ఈవో కిషన్ రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, వినయ్ శర్మ తదితరులు పాల్గొనగా అర్చకులు రాంబాబు సతీమణి లలితాదేవి మంత్రి భార్యకు బొట్టు పెట్టి మరీ ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, శ్రీనివాస్,కిరణ్, మల్లేశం పాల్గొన్నారు



## జ్యోతిరావు పూలే మరియు మల్టీపర్పస్ స్కూల్ పార్కులలో ప్రవేశ రుసుము మాఫీ కోసం మరియు 44 పార్కుల ఆధునికరన అభ్యర్థన.

కరీంనగర్ నివాసిగా పార్కులు వ్యక్తిగత మరియు కుటుంబాలకు ముఖ్య వినోద ప్రదేశాలుగా, ప్రజల శారీరక ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు మరియు నవ సమాజా నిర్మాణానికి పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని మనందరి విశ్వాసం. కానీ వీటికి కూడా ప్రవేశ రుసుమును విధించడం వల్ల ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజలకు భారంగా మారిందని, ఈ విషయాన్ని పురస్కరించుకొని మన కరీంనగర్ పట్టణంలోని జ్యోతిరావు పూలే మరియు కొత్తగా నిర్మించినటువంటి మల్టీపర్పస్ స్కూల్ పార్కులలో ప్రవేశ రుసుము విధానాన్ని పున పరిశీలించాలని ఈ దిశగా మున్సిపల్ అధికారులు ఆలోచన మరియు కొంత ఆసక్తిని చూపాలని సూచన. అదే విధంగా పార్కులలో సౌకర్యాలు కల్పించడానికి కూడా నిధులు అవసరమని మేము అర్థం చేసుకున్నాం. వాటి నిర్వహణకు విరాళాలు, చందాలు లేదా ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించడం ద్వారా వచ్చే నిధులతో పార్కులను నిర్వహించవచ్చు అని మేము విశ్వసిస్తున్నాము. అలాగే కరీంనగర్లో 44 మున్సిపల్ పార్కులు పేపర్ పై ఉన్నాయని కానీ వీటిలో పట్టణ ప్రజలకు మాత్రం కొన్నే కనిపిస్తున్నాయి మున్సిపల్ కార్పొరేషన్ వారు ఆ పార్కులను కూడా సుందరీకరించి, ఆధునీకతకు అనుగుణంగా ప్రజలందరికీ అందుబాటులకు తీసుకువచ్చి మున్సిపల్ కార్పొరేషన్ వారు తమ అంకిత భావాన్ని చిత్తశుద్ధిని ప్రదర్శించాలని కోరుతున్నాం అని తెలిపారు.

## పేదింటి అడబిడ్డల కుటుంబాలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకాలు

### చెక్కుల పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవరి 07)**

కుభీర్ మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయం లో మండలం లోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు మంగళవారం కళ్యాణ లక్ష్మి,(72) షాదీ ముభారక్ (4) చెక్కులను స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పంపిణీ. చేశారు. మండలానికి చెందిన ఆయా గ్రామాలకి చెందిన 23 మంది లబ్ధదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు ఈ కార్యక్రమంలో , డిప్యూటీ తహశీల్దార్, ఆయా గ్రామాల తాజా మాజీ, ప్రజా ప్రతినిధులు , సర్పంచులు ,ఎంపీటీసిలు, మండల నాయకులు , కార్యకర్తలు , మండల ఆయా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.






## అస్వస్థకు గురైన మహాత్మా జ్యోతిబాపూలే గురుకులం విద్యార్థినులను పరామర్శించిన సుడా చైర్మన్

### అస్వస్థతకు గల కారణాలను తెలుసుకొని విచారణ జరుపుతామని భరోసా ఇచ్చిన సుడా చైర్మన్

### దాదాపు అందరు విద్యార్థినులు స్వల్పంగా అస్వస్థ గురయ్యారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి

**కరీంనగర్ జనవరి 7**

మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో అస్వస్థకు గరై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన విద్యార్థినులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు.అస్వస్థకు గల కారణాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కాలిఫ్లవర్ కూర తిన్నామని రాత్రి పదకొండు గంటల సమయంలో కొందరికి కడుపు నొప్పి కొందరికి వాంతులు విరేచనాలు మొదలయ్యాయని నరేందర్ రెడ్డితో విద్యార్థినులు చెప్పారు.ముప్పై మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారని అందులో ఇరవై మంది స్వల్పంగా మిగితా పది మంది కొంత ఎక్కువగా ఎక్కువగా అస్వస్థకు గురయ్యారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అస్వస్థకు గల కారణాలను ల్యాబ్ ద్వారా పరీక్ష చేయాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డిని నరేందర్ రెడ్డి కోరారు.సూపరింటెండెంట్ వీరారెడ్డి మాట్లాడుతూ స్వల్పంగా అస్వస్థకు గురైన విద్యార్థినులకు మందులు ఇచ్చి పంపించామని మిగితా వారికి చికిత్స చేసి పంపిస్తామని అస్వస్థ కు గల కారణాలను విశ్లేషించి నివేదిక అందజేస్తామని తెలిపారు.సుడా చైర్మన్ వెంట తాజొద్దిన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెరాజ్, అశ్రాఫ్, బషీర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,నదీమ్,ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు రహదారి భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

### వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమా సాగర్

**ఎండపల్లి, జనవరి 07( ప్రజా తీర్పు ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రత నియమాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ మాట్లాడుతూ అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వివేచన, విచక్షణతో మాత్రమే వాహనాలు నడపాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. జిబ్రా క్రాసింగ్ ల వద్దనే రోడ్డు దాటాలని, బస్సు దిగే క్రమంలో బస్సు ఆగినాకే దిగాలని తెలిపారు. విద్యార్థులు తగిన వయసు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, విద్యార్థులు మత్తు పానీయాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మకంటి శ్రీనివాస్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## వార్త పత్రికలే సమాజానికి నాలుగో స్తంభం...

### కోరుట్ల ఎస్.ఐ ఎస్ శ్రీకాంత్... ప్రజాపక్షం 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...

**ప్రజాతీర్పు : ప్రతినిధి కోరుట్ల**

జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.శ్రీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రజాపక్షం జాతీయ తెలుగు దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో నాలుగో స్తంభం వార్తాపత్రికలని ప్రజాపక్షం దినపత్రిక ప్రజల మధ్య ఉండి అతి తక్కువ సమయంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు అధికారులకు నాయకులకు వారధిగా నిలుస్తూ ప్రజాదారణ పొందుతున్న ప్రజాపక్షం యాజమాన్యానికి, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాత్రికేయులు గుర్తించి తమ కథనాల ద్వారా అధికారులకు అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం వల్ల ఎన్నో ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని కొనియాడారు. మును ముందు ఇలాగే ఇంకా ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్.ఐ ఎస్ శ్రీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు షికారి రామకృష్ణ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సలీం ఫారుఖీ,కోరుట్ల ప్రజాపక్షం ఆర్.సి రిపోర్టర్ మహమ్మద్ అలీ తో పాటు సీనియర్ పాత్రికేయులు ముబీన్, సాజిద్ అలీ, కటుకం గణేష్, పండిత్ శంకర్, జిల్లా శ్రీనివాస్, కోరుట్ల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశారామ్‌కు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ : బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో శిక్ష అనుభవిస్తున్న వివాదస్పద అధ్యాత్మిక గురువు ఆశారామ్‌కు మధ్యంతర బెయిల్ లభించింది. 86 ఏళ్ల ఆశారామ్‌కు వైద్య చికిత్స నిమిత్తం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన న్యాయవాది కోరగా.. విచారణ జరిపిన సుప్రీంకోర్టు మంగళవారం మార్చి 31 వరకూ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే ఆయన ఎవ్వరినీ కలవరాదని, అనుచరులతో సమావేశం కారాదని షరతులు విధించింది. కాగా శిక్షను రద్దు చేయాలని కోరుతూ ఆశారామ్ దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ ఎంఎం సుంద్రేశ్, జస్టిస్ రాజేశ్ బిందాల్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఆశారాం ప్రస్తుతం జోధ్‌పూర్ సెంట్రల్ జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. 2013లో ఆశ్రమంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో పోక్సో కోర్టు ఆశారాంకు జీవితఖైదు విధించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇప్పటి వరకూ 11 ఏళ్ల జైలు శిక్షను ఆశారాం అనుభవించారు.

# డెయిరీని దెబ్బతీయడానికి కుట్రలు...

## ఇది లక్ష రైతు కుటుంబాల సంస్థ..

## ఇలాంటి సంస్థపై నిరాధార ఆరోపణలు తగవు

## నష్టాల సంస్థను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాం..

## కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు

**( తాండ్ర శరత్ రావు - కరీంనగర్,జనవరి 7 )**



లక్ష మంది రైతు కుటుంబాలకు సంబంధించిన డెయిరీని దెబ్బతీయటానికి కుట్రలు జరుగుతున్నాయని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అనుమతులతో శాస్త్రీయంగా,పర్యావరణానికి ఎలాంటి హాని లేని విధంగా పాలు, పాల పదార్థాలు తమ వద్ద ప్రాసెస్ అవుతున్నాయని తెలిపారు.మంగళవారం డెయిరీ ఆవరణలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేవలం కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం రైతు కుటుంబాలకు చెందిన సంస్థను అబాసు పాలు చేయాలని చూస్తున్నారని అన్నారు.రైతుల కృషి, అధికారుల ప్రోత్సాహం, ప్రజా ప్రతినిధుల సహకారంతో కరీంనగర్ డెయిరీరాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. డెయిరీ కారణంగా పరిసర ప్రాంతాలు కాలుష్యానికి గురవుతున్నాయని కొందరు,పాలలో నీళ్లు కలుపుతున్నారని మరికొందరు, డెయిరీ నుండి విష పదార్థాలు వెలువడుతున్నాయని ఇంకొందరు అటు కాలుష్య నియంత్రణ మండలికి, ఇటు అధికారులకు ఫిర్యాదులు చేస్తూ వస్తున్నారని చెప్పారు.నిబంధనలకు అనుగుణంగా చట్టబద్ధమైన సంస్థలకు ఫిర్యాదు చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, దానిని తాము స్వాగతి స్తామని తెలిపారు. డెయిరీ ద్వారా వాతావరణ కాలుష్యం ఏర్పడుతున్నదనివచ్చిన ఫిర్యాదులపై సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే రెండుసార్లు తమ సంస్థను సందర్శించి పరిశీలించి వెళ్లారని చెప్పారు. అదే నిజమైతే, కాలుష్య నియంత్రణ మండలికి చర్యలు తీసుకునే అధికారం ఉందన్నారు.కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ప్రతిరోజు 1,80,000 లీటర్ల పాల సేకరణ జరుగుతుండగా, అందులో లక్ష 4 వేల లీటర్ల పాల విక్రయాలు జరుగుతున్నాయని అన్నారు.పాల పదార్థాల తయారీకి గానూ,మరో 40 వేల లీటర్ల పాలను ఉపయోగిస్తున్నామన్నారు. ఇవి పోగా మిగిలిన 30 వేల లీటర్లను పౌడర్ గా మార్చడానికి చిత్తూరుపంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇటీవల రాష్ట్రప్రభుత్వం దేవాలయాలకు అవసరమైన నెయ్యి, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే పాలు విజయ డెయిరీ నుంచి మాత్రమే తీసుకోవాలనే నిబంధన విధించడంతో, తాము సేకరిస్తున్న పాలే మిగిలిపోతున్నాయని చెప్పారు.అలాంటప్పుడు పాలలో నీళ్లు కలపడం అన్నది అసంబద్ధమని కొట్టి పడేశారు. తమ ఉత్పత్తులలో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఎలాంటి రసాయన పదార్థాలను వినియోగించడం జరగదన్నారు.ఇక బాయిల్ చిమ్నీ ద్వారా బూడిద, పొగ వ్యాప్తి చెందు తుందన్న ఆరోపణలుఅవాస్తవం అన్నారు. చిమ్నీ ద్వారా బూడిద, పొగ బయటకు వ్యాప్తి చెందే ప్రసక్తే లేదన్నారు. పాలు, పాల పదార్థాల తయారీ నిమిత్తం ఉపయోగించే నీటిని ఎంప్లుయెంట్ ట్రీట్మెంట్ ద్వారా శుద్ధి చేస్తూ తిరిగి సంస్థ అవసరాలకు వినియోగిస్తున్నందున భూగర్భ జలాల కాలుష్యం ఉండే ప్రసక్తి లేదన్నారు.కరీంనగర్ పట్టణంలో 1971లో డెయిరీ ప్రారంభం అయిన తర్వాత తొలుత లాభాల్లో నడిచినా, అనంతరం నష్టాల బాట పట్టిందన్నారు.1998 కి ముందుఈ సంస్థ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య ఆధ్వర్యంలో నడిచిందని, ఆ కాలంలో ప్రతిరోజు 12 వేల లీటర్ల పాల సేకరణ జరిగితే, కేవలం నాలుగు వేల లీటర్ల విక్రయాలు జరిగేవన్నారు.సేకరించిన పాల విక్రయాలు లేక నెలకు 30 లక్షల అదనపు భారంతో సంస్థ నష్టాల బాట పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి సంస్థలో అనేక మార్పులు తెచ్చి, 55 కు పైగా సంక్షేమ పథకాలు అమలు చేసి లక్ష 80వేల లీటర్ల పాల సామర్థ్యానికి సంస్థను తీసుకువెళ్లి రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టగలిగామన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన పాలను, అనేక రకాల పాల పదార్థాలను ఉత్పత్తి చేస్తూ ప్రజల నమ్మకాన్ని చూరగొన్నామని చెప్పారు.రాష్ట్రంలో ఏ పాల ఉత్పత్తిదారుల సంస్థకు లేని ఆదరణ కరీంనగర్‌డెయిరీకి ఉందన్నారు.ఇలాంటి సంస్థపై అసత్య ప్రచారాలు తగవని, వినియోగదారులు ఈ ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ విద్యాలయలను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట జనవరి 7**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలంలో గల పలు ప్రభుత్వ పాఠశాలలను, హాస్టల్ ను మంగళవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని అనుష తనిఖీ చేశారు.మండల కేంద్రము లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,మహాత్మా జ్యోతి భా పులే డిగ్రీ కళాశాల ను దుమాలలో గల ఏకలవ్య గురుకుల పాఠశాల లో గల వంట గదులను,స్టోర్ రూం లను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఏకలవ్య గురుకుల పాఠశాలలో స్టోర్ రూం తనిఖీ చేసి కారం పొడి నిల్వ చేసే డబ్బాలు శుభ్రంగా లేవాలని, వాటిని శుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.అదే విధంగా గొల్లపల్లి గ్రామంలో గల బిసి సంక్షేమ బాలుర వసతి గృహంలో గల స్టోర్ రూం తనిఖీ చేసి విద్యార్థులకు అల్పాహారం అందించే సమయంలో వాడే పల్లీలు పురుగు పట్టి ఉండడంతో వాటిని బయట పడ వేయాలని వాటి స్థానంలో కొత్త పల్లిలు తీసుకురావాలని ఇంచార్జి వార్డెన్ రాజశేఖర్ కు ఆమె సూచించారు. వంట గది, స్టోర్ రూం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంచార్జీ వార్డెన్ రాజశేఖర్ కు ఆమె సిరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆహార పదార్థాలు విక్రయించేవారు ఎప్పటికప్పుడు తయారీ డేటును ఎక్స్పైర్ కాకుండా ఎప్పటికప్పుడు గమనించి ప్రజల ఆరోగ్యాలు కాపాడవలసిందిగా కోరారు. మీ మండలంలో గాని గ్రామంలో గాని ఎలాంటి కల్తీ ఆహారాలు అమ్మినట్లయితే మాకు సమాచారం అందించవలసిందిగా తెలిపారు.

## బిజెపి కార్యాలయం పై దాడి అమానుషం

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**

తెలంగాణ బిజెపి ఆఫీస్ పై దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలు దుండగులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బడుగు బలహీనవర్గాల కు బిజెపి దగ్గరవుతుంటే ఒరే లేక కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారని మండల బిజెపి పార్టీ నాయకులు ఆరోపించారు. కన్న తల్లి లాంటి పార్టీ బిజెపి తెలంగాణలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న ప్రజల పక్షాన నిలబడుతు పోరాడుతున్న పార్టీ కార్యాలయం పై దాడి చేయడం పిరికిపంద చర్య అని బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు సంఘ రవి, మండల కార్యదర్శి వడ్లూరి శ్రీనివాస్, మండల బిజెపి సీనియర్ నాయకులు భోగం నరేష్ గౌడ్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మరొక్కసారి ఇలాంటి దుర్మార్గాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వడ్లూరు సాయిలు బండిపెల్లి చంద్రయ్య బండి పల్లి సునీత, బండి పెల్లి పద్మ, సాయిలు , సీనియర దొమ్మాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముంబైలో దుమాల వ్యక్తి మృతి

### మృతదేహం స్వగ్రామం రావడం కోసం దాతల ఎదురుచూపు

### దుఃఖ సముద్రంలో కుటుంబం

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట జనవరి 7**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమ్మాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బొంబాయిలో ప్రమాదవశాస్తూ బంగ్లా పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం రోజు చోటుచేసుకుంది. కుటుంబ ల, స్థానికుల వివరాలు ప్రకారం ఖానాపురం రాజు అనే వ్యక్తి బ్రతుకుతెరువు కోసం కుటుంబ సభ్యులతో మహారాష్ట్ర లోని ముంబై లో ఉంటున్నాడు. సోమవారం యధావిధిగా భవన కార్మికుని వృత్తిలో భాగంగా వీధిలోకి వెళ్ళాడు. సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు కాలుజారి బంగ్లా పై నుంచి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో మృతదేహాన్ని స్వగ్రామమైనటువంటి దుమాల గ్రామంలో తరలించి అంత్యక్రియలు చేసేందుకు చిల్లి గవ్వలేక భార్య ఇద్దరు పిల్లలు దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఫోన్ పే గాని గూగుల్ పే గాని చేసే దాతలు ఖానాపురం లక్ష్మణ్ 9133682837,889729946 సహాయం అందించవలసిందిగా కోరుతున్నారు.

## నా డివిజన్ అభివృద్దే నా లక్ష్యం

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి వినోద్ :-**

మంగళవారం మారుతి నగర్ అసోసియేషన్ సభ్యులు మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ ను కలిసి నూతన సమత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే వారు ఎదురుకుంటున్న బోర్ నీటి సౌకర్యం కోసం జగదీశ్ గౌడ్ ను బోర్ మోటార్, పైప్ మరియు ఎలక్ట్రికల్ వైర్ కావాలని అడిగితే తను తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకు, మూర్తి, జయంత్, రాము,శర్మ, సంతోష్, రఘు, అరవింద్, వెంకటేష్,సాయి పాల్గొన్నారు.





## ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో అందజేత

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి

**ప్రజా తీర్పి బ్యూరో చీఫ్ రాజన్న సిరిసిల్ల, జనవరి -7**

జిల్లాలో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సున్చుల కుమారస్వామి తిరిగి ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూలి తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సంచుల కుమారస్వామి గ్రామ సర్వే నెంబర్ 464లో గల 3 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటిదాకా దాదాపు 250 ఎకరాలు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం

### నిబంధనలకు విరుద్ధంగా చ్కెనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు.

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవరి 07)**




జిల్లా పరిధిలో చైనా మంజా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఒక ప్రకటనలు తెలిపారు. జిల్లాలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా చ్కెనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాంజా వాడడం వలన ప్రజలకు జంతువులకు ప్రాణాపాయం వాటిల్లే ప్రమాదం ఉన్నదని. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, న్కెలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కెనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. విక్రయించిన మాంజా తో ఎద్దైనా ప్రమాదం జరిగినట్లయితే విక్రయ దారులు కూడా ఆ కేసుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని. ఎవ్వరయిన ఈ సూచనలకు విరుద్ధంగా చైనా మంజా నిలువచేసిన, అమ్మిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని ఉన్నారు.అలాగే ఎవరైనా చ్కెనా మాంజా విక్రయిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. ఎవరి షాపు లో ఉన్నట్లయితే అ యజమాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో అప్ప చెప్పండని కోరారు.

## అస్వస్థతకు గల కారణాలను తెలుసుకొని విచారణ జరుపుతామని భరోసా ఇచ్చిన సుడా చైర్మన్

### దాదాపు అందరు విద్యార్థినులు స్వల్పంగా అస్వస్థ గురయ్యారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి

**కరీంనగర్ జనవరి 7**

మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో అస్వస్థకు గరై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన విద్యార్థినులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు.అస్వస్థకు గల కారణాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కాలిఫ్లవర్ కూర తిన్నామని రాత్రి పదకొండు గంటల సమయంలో కొందరికి కడుపు నొప్పి కొందరికి వాంతులు విరేచనాలు మొదలయ్యాయని నరేందర్ రెడ్డితో విద్యార్థినులు చెప్పారు.ముప్పై మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారని అందులో ఇరవై మంది స్వల్పంగా మిగితా పది మంది కొంత ఎక్కువగా ఎక్కువగా అస్వస్థకు గురయ్యారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అస్వస్థకు గల కారణాలను ల్యాబ్ ద్వారా పరీక్ష చేయాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డిని నరేందర్ రెడ్డి కోరారు.సూపరింటెండెంట్ వీరారెడ్డి మాట్లాడుతూ స్వల్పంగా అస్వస్థకు గురైన విద్యార్థినులకు మందులు ఇచ్చి పంపించామని మిగితా వారికి చికిత్స చేసి పంపిస్తామని అస్వస్థ కు గల కారణాలను విశ్లేషించి నివేదిక అందజేస్తామని తెలిపారు.సుడా చైర్మన్ వెంట తాజొద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెరాజ్, అశ్రాఫ్,బషీర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,నదీమ్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.






## జాతీయ రోడ్డు భద్రత ఫ్లెక్సీ ని ఆవిష్కరించిన ఎస్సై రమాకాంత్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట జనవరి 7**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రమాకాంత్ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ఫ్లెక్సీని మంగళవారం రోజు ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని కట్టెల బాబు (ఆర్టీవో కన్సల్ట్) అనే వ్యక్తి జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల ఈ నెల ఒకటో తారీకు నుంచి 31 తారీకు వరకు ప్రతి వాహనాలు రోడ్డు పద్ధతి పాటించాలి అనే ఫ్లెక్సీని ఎస్ఐ చేతుల మీదుగా ప్రారంభించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లమీద వెళ్లే ప్రతి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలకి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకొని వాహనం నలపాలం అన్నారు. మద్యం సేవించే వాహనం నడపకూడదు అన్నారు, జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవ వార్షికోత్సవము విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల పరుశురాములు, వన్య ప్రేమికుడు దుంపెన రమేష్, శ్రీ రామోజీ శేఖర్, కట్టెల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల గృహంలో బాలికకు ఆశ్రయం

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

**ప్రజా తీర్పు న్యూస్ మంచిర్యాల జిల్లా, దండే భూమన్న జనవరి7**



జిల్లా బాలల రక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది బృందం మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో కాపాడిన 8 సంవత్సరాల బాలికకు ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం కల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం జనవరి 15వ తేదీన మంచిర్యాల రైల్వేస్టేషన్ సమీపంలో 8 సంవత్సరాల బాలిక కాజల్ ను రెస్క్యూ చేయడం జరిగిందని, బాలల పరిరక్షణ సమితి ముందు బాలికను హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం అందించి సంరక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. అప్పటినుండి ఈ బాలికకు సంబంధించి ఎవరు రాలేదని, ఈ బాలికకు సంబంధించి ఎవరైనా ఉన్నట్లయితే తగిన ఆధారాలతో జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్ / నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 8886592786, 9441506519, 9908541697 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.



## ప్రతి రైతుకు ఎకరానికి 15000 రూ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు - డాక్టర్ రాజా రమేష్

**ప్రజా తీర్పు న్యూస్ మంచిర్యాల జిల్లా దండే భూమన్న 07 జనవరి**

కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రైతన్నలకు ప్రతి ఎకరానికి 17,500 రూపాయలు బాకీ పడిన విషయాన్ని ప్రతి గ్రామంలో తిరుగుతూ కడ పత్రాలు అంటిస్తూ అందుబాటులో ఉన్న రైతన్నలకు, గ్రామస్తులకు వివరిస్తూ చెన్నూరు నియోజకవర్గ జైపూర్ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు చక్కటి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.

## నేడు 'జమిలి' ప్యానెల్ తొలి భేటీ

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికలపై ఏర్పాటైన పార్లమెంటరీ ప్యానెల్ తొలి సమావేశం బుధవారం జరగనుంది. జమిలి ఎన్నికల కోసం ప్రతిపాదించిన రెండు బిల్లులను పరిశీలించనుంది. ఈ బిల్లులపై న్యాయ మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులు ప్యానెల్ సభ్యులకు వివరించనున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యాంగం (129వ సవరణ)బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ) బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వీటిని పరిశీలన కోసం ఈ ప్యానెల్‌కు పంపిన సంగతి తెలిసిందే. బిజెపి ఎంపి, కేంద్ర న్యాయ శాఖ మాజీ సహాయ మంత్రి పి.పి. చౌదరి నేతృత్వంలో 39 మంది సభ్యులతో పార్లమెంట్ జాయింట్ కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ ప్యానెల్‌లో కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ వాద్రా, జెడి(యు) నుంచి సంజరు ఝా, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే, ఆప్ నుంచి సంజరు సింగ్, టిఎంసి నుంచి కళ్యాణ్ బెనర్జీతో సహా ప్రధాన పార్టీల సభ్యులు ఉన్నారు. ముందుగా 31 మందితో ఈ ప్యానెల్‌ను ఏర్పాటు చేసినా, తరువాత పలు రాజకీయ పార్టీల విజ్ఞప్తితో ఈ సంఖ్యను 39కు పెంచారు. ఇందులో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు : జిల్లా కలెక్టర్

**ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డు ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు**

**ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు**

**అవసరమైన రహదారులకు రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టాలి**

**రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ**

**రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**

**రహదారులకు ఇరువైపులా పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**



**ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ రాజన్న సిరిసిల్ల , జనవరి,07:-**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతీ రోడ్ల వద్ద ఉన్న , మున్సిపాలిటీ పరిధిలో గల ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని, రోడ్లమీద వాహనాలు పార్కింగ్ చేయకుండా తగు చర్యలు చేపట్టాలని చూడు అధికారులను ఆదేశించారు.ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డు ల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు, ఫూట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు,స్పీడ్ కంట్రోల్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ప్రతి వారం ఒకరు చనిపోతున్నారని, దిని నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచిస్తూ జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే తంగళ్ళపల్లి, తిప్పాపూర్ %శ% రోడ్, గంభీరావుపేట్, కోనరావుపేట ముస్తాబాద్, చందుర్తి, బోయినపల్లి, కోదురుపాక జంక్షన్ వంటి 13 ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా ప్రమాద నివారణ చర్యలు సూచించే గోడ ప్రతులు, పోస్టర్లను ఆవిష్కరించినారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్ అండ్ బీ. ఈ.ఈ. వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్షన్ , మున్సిపల్ కమిషనర్లు, లావణ్య,అన్వేష్, పి.అర్.ఈఈ సుదర్శన్ రెడ్డి , జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పంచాక్షరి, ఆర్.టి.సి. డి.ఎం లు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలి

**విద్యాలయాల ఆవరణలో స్వచ్ఛత పనులు చేపట్టాలి**

**ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ రాజన్న సిరిసిల్ల, జనవరి 7**

ప్రతి గ్రామం శుభ్రంగా ఉండేలా పరిశుభ్రత పనులు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. స్వచ్ఛత, పరిశుభ్రత తదితర అంశాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నిత్యం ఉదయం 9 గంటలకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామంలో ఎక్కడా నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, మురికి కాలువలు లేని చోట కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మించాలని ఆదేశించారు. తాగు నీరు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పైప్ లైన్ లలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే సరి చేయించాలని సూచించారు. ప్రతి రోజూ గ్రామాల్లో సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, సెగ్రిగేషన్ చేయించాలని పేర్కొన్నారు. కంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించాలని వివరించారు. ఇంకా ఎక్కడైనా వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించుకొని వారు ఉంటే వారికి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి ఇతర పన్నులు 100 శాతం వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**విద్యాలయాల పై ప్రత్యేక దృష్టి**


జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాలయాలు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాలయాల ఆవరణలో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని, చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. ప్రతి విద్యాలయానికి నిత్యం నీరు సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, డీఎల్పీఓ నరేష్, ఎస్బీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తికి సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్ష

### రెండు వందల రూపాయల జరిమానా: సీఐ శ్రీనివాస్ గౌడ్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట జనవరి 7**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో ఈటీవీలో దొంగతనం చేసిన కేసులో మహారాష్ట్ర కు చెందిన వ్యక్తికి ఒక సంవత్సరం కఠిన కార్యకలా జైలు శిక్షతోపాటు 200 రూపాయల జరిమానా సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి సృజన విధించారని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వారి వివరాలు ప్రకారం గొల్లపల్లి లో గల పిల్లి రణధీర్ కు చెందినఇంట్లో తేది: 08.10.2023 మధ్యాహ్నం ఇంటికితాళం వేసి పగలగొట్టి బీరువా తెరిచి అందులో రెండు లక్షల రూపాయలు నగదు, ఒక జత అర తులం బంగారు చెవి కమ్మలు వాళ్ల భార్య వి వాళ్ల కూతురు లక్ష్మీ క్రాంతి యొక్క అర తులం బంగారు చెవి కమ్మలు పోయినావని బాధితుడు ఎస్సై రమాకాంత్ కు ఫిర్యాదుగా దర్యాప్తులో భాగంగా మహారాష్ట్ర లోని పర్బని జిల్లా ఎం ఎం పహాడి గ్రామం సులేమాన్ నగర్ కు చెందినషేక్ ఖయ్యూం(21) అనే వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.చార్జిషీట్ దాఖలు చేయగా CMS ఎస్. ఐ. రవీందర్ నాయుడు మరియు కోర్టు కానిస్టేబుల్ శంకర్ ఆధ్వర్యంలో నేరస్తుడు నేరం ఒప్పుకున్నందున న్యాయమూర్తి సృజన నేరస్తుడు అయిన షేక్ ఖయ్యూంకు ఒక సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రెండు వందల రూపాయల జరిమానా విధించడం జరిగింది అని ప్రకటన ద్వారా తెలిపారు.



# గౌతమ్ నగర్ గేటు వద్ద 30 కోట్లతో ఆర్ యు బి నిర్మాణానికి సర్వం సిద్ధం

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తో వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం (రివ్యూ మీటింగ్)

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి వినోద్ :-**

గౌతమ్ నగర్ ప్రజలకు మరియు ఇతర వాహనదారులకు దశాబ్ద కాలంగా నెలకొన్న రైల్వే గేటు అవస్థలు తీరని ఉన్నాయి. రూ 30 కోట్ల రూపాయల వ్యయంతో గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్యుబి నిర్మాణానికి వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించామని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి మరియు జలమండలి మరియు ప్రాజెక్టు అలాగే విద్యుత్ వివిధ శాఖల అధికారులతో ఆయన ఆర్యుబిపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 30 కోట్ల రూపాయల వ్యాయామంతో గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్యుబి నిర్మాణానికి సర్వం ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి అని తెలిపారు. అలాగే మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వాజ్పేయి నగర్ ఆర్యువి



నిర్మాణం అల్వాల్ మచ్చ బొల్లారం తదితర ప్రాంతాలలో సుమారు 5 ఆర్యుబీలు నిర్మాణానికి చర్చలు జరిపామని తెలిపారు త్వరలో ఈ పనులు ప్రారంభించాలని వివిధ శాఖల అధికారులకు ఆయన సూచించారు సమన్వయంతో పనిచేసి ఆర్ యు బి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, రైల్వే అధికారులు సీనియర్ డి ఈ ఎన్ జగదీష్ మరియు ప్రసాద్ ప్రాజెక్టు అధికారులు సుదర్శన్ జిహెచ్ఎంసి అధికారులు ఈ లక్ష్మణ్ డిఇ లౌక్య ఏ ఈ దివ్య జ్యోతి అలాగే జలమండలి జిఎం సునీల్ ఏ ఈ నవీన్ తో పాటు విద్యుత్ శాఖ ఏడిఈ చంద్రశేఖర్ స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంధకారంలో అమెరికా ప్రజానీకం

### మంచు తుపాను కమ్మేయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### పలు రాష్ట్రాల్లో ఎమర్జన్సీ

వాషింగ్టన్ : అమెరికాలో లక్షలాది మంది ప్రజానీకం అంధకారంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతిపెద్ద మంచు తుపాను సెంట్రల్, తూర్పు అమెరికాను కమ్మేయడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అత్యంత శీతల గాలులు, భారీగా కురుస్తున్న హిమపాతంతో ప్రజలు వణికిపోతున్నారు. మంచు తుపాను సంబంధిత కారణాలతో ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం నాడు 2300కి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. వేలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మిస్సోరి నుండి వర్జీనియా వరకు దాదాపు రెండు లక్షలమంది ప్రజలు విద్యుత్ లేకుండా చీకట్లో మగ్గుతున్నారు. ఈ సంవత్సరంలో మొట్టమొదటిదైన ఈ మంచు తుపాను మంగళవారం రాత్రికి తూర్పు దిశగా పశ్చిమ అట్లాంటిక్ ప్రాంతంలోకి పయనించనుంది. ఈ తుపాను ఉధృతి తగ్గినా మరికొన్ని రోజుల పాటు గడ్డ కట్టించే ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని భావిస్తున్నారు. కన్సాస్ సిటీ వంటి కొన్ని నగరాల్లో మైనస్ల్లోకి ఉష్ణోగ్రతలు వెళ్లిపోయాయి. అమెరికా గల్ఫ్ తీర ప్రాంతంలో ఈ సీజనులోనే అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. కాగా బాధిత ప్రాంతాలకు తక్షణమే సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తోందని వైట్హౌస్ ప్రతినిధి చెప్పారు. మంచు తుపాను కారణంగా వాషింగ్టన్లో కార్యాలయాలు, స్కూళ్ళు మూతపడ్డాయి. కెంటకీ ప్రాంతంలో ప్రమాదకర స్థాయిలో మంచు కురుస్తుండడంతో హైవేలన్నీ మంచు దిబ్బలుగా మారిపోయాయి. సరస్సులన్నీ గడ్డ కట్టేసి మంచు మైదానాలుగా మారిపోయాయి. కెంటకీ, మిస్సోరి, వర్జీనియా, మేరీల్యాండ్, టెక్సాస్ సహా పలు రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితులను ప్రకటించారు. అత్యవసరమైతే తప్ప రోడ్లపైకి వెళ్ళవద్దని ప్రజలను కోరారు. వాతావరణ మార్పుల వల్ల ఇటువంటి విపరీతమైన వాతావరణ పరిస్థితులు రాన్రాను సర్వసాధారణమై పోతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## యూన్ అరెస్టుకు మరో వారెంట్ జారీ

సియోల్ : దేశంలో సైనిక పాలన విధించిన కేసులో అభిశంసించబడిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ను అరెస్టు చేసేందుకు మరోసారి వారెంటు జారీ అయింది. ఈ మేరకు దక్షిణ కొరియా అవినీతి నిరోధక సంస్థకు ఆదేశాలు అందాయి. సస్పెండయిన అధ్యక్షుడి అరెస్టుకు గత శుక్రవారం దర్యాప్తు అధికారులు తీవ్రంగా యత్నించి విఫలమయ్యారు. యూన్ను అరెస్టు చేయాల్సిందేనని దక్షిణ కొరియన్లు అధ్యక్ష భవనం ఎదుట శిబిరాలు ఏర్పాటు చేసి డిమాండ్ చేస్తున్నారు. వీరికి పోటీగా యూన్ తన అనుయాయులను ఆందోళనకు దింపారు. దీంతో అక్కడ ఆరు గంటలపాటు ఉద్రిక్తత నెలకొంది. ఈ సారి యూన్ను అరెస్టు చేసే బాధ్యత పోలీసులే తీసుకోవాలని దర్యాప్తు అధికారులు కోరారు. మొదట జారీ చేసిన అరెస్టు వారెంట్ అమలుకు వారం రోజులు మాత్రమే గడువు ఇచ్చారు. తాజాగా జారీ చేసిన వారెంటు ఎన్ని రోజులు అమల్లో వుంటుందో నిర్దిష్టంగా వెల్లడించలేదు. యూన్ను నిర్బంధంలోకి తీసుకోవడానికి సియోల్ పశ్చిమ జిల్లా కోర్టు గత వారం మొదటి వారెంట్ జారీ చేసింది. ఆయన నివాసాన్ని సోదాచేయడానికి విడిగా మరో వారెంట్ ఇచ్చింది.. డిసెంబరు 3న విధించిన మార్షల్ లా డిక్రీపై ప్రశ్నించేందుకు హాజరు కావాల్సిందిగా అధికారులు పంపిన సమన్లను ఆయన ధిక్కరిస్తూ వచ్చారు. ఆ తర్వాత అధికారులు మరో ప్రయత్నం చేయలేదు. సోమవారంతో ఆ కోర్టు వారంట్ల గడువు ముగిసిపోయింది.

## భద్రతా బలగాల దాడిలో పది మంది దుండగులు మృతి

మెక్సికో సిటీ : మెక్సికోలో సోమవారం భద్రతాదళాలు సాయుధ దుండగులపై ఘర్షణకు దిగాయి. ఈ ఘటనలో 10 మంది సాయుధ దుండగులు మరణించగా, ముగ్గురు పోలీసులు గాయపడినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. డ్రగ్స్కు నిలయంగా మారిన గ్వానాజువాటోలోని యురిరియా మునిసిపాలిటీలో పోలీసులు, మిలటరీ సంయుక్తంగా నిర్వహిస్తున్న సమయంలో సోమవారం తెల్లవారుజామున కాల్పులు జరిగాయి. తొలుత ఎనిమిది మంది మరణించినట్లు గ్వానాజువాటో రాష్ట్ర భద్రతా విభాగం ప్రకటించింది. అయితే తుపాకీ గాయాలతో మరో రెండు మృతదేహాలను గుర్తించామని పేర్కొంది. దొంగతనానికి గురైన పలు వాహనాలు, బుల్లెట్ప్రూఫ్ చొక్కాలు, డజనుకి పైగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మెక్సికోలో గ్వానాజువాటాలో స్థానిక శాంటా రోసాడి లిమా గ్యాంగ్, లాటిన్ అమెరికాకు చెందిన జాలిస్కో న్యూజనరేషన్ డ్రగ్స్ ముఠాల మధ్య ఘర్షణలు తరచుగా జరుగుతుంటాయి. అధికారిక గణాంకాల ప్రకారం.. 2006లో డ్రగ్స్ అక్రమ రవాణాను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సైన్యాన్ని మోహరించినప్పటి నుండి మెక్సికోలో హింసాత్మక ఘటనల్లో 4,50,000 మందికి పైగా మరణించారు.






## సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజా తీర్పు న్యూస్ మంచిర్యాల, దండే భూమన్న జనవరి,6, 2025:**

రాష్ట్రంలో సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయతీలోని వీరాంజనేయ గ్రామ సంఘం-రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ అంశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, అన్ని రకాల రుచికరమైన ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. లబ్దిదారులకు కేటాయించిన 10 లక్షల రూపాయల ప్రాజెక్టు విలువలో 4 లక్షల రూపాయలు సభ్యురాలి వాటాధనం, 6 లక్షల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందిస్తామని, మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ వాహనం ద్వారా చేపలు పొందేందుకు 7416639967 నంబర్లో సంప్రదించవచ్చని, ప్రజలు ఈ వాహనాన్ని వినియోగించుకొని లబ్దిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిబెట్లో భారీ భూకంపం..

ఖాట్మండు : నైరుతి చైనా అటానమస్ ప్రాంతమైన టిబెట్ జిజాంగ్లోని డింగ్రి కౌంటీలో మంగళవారం ఉదయం భారీ భూకంపంలో 126 మంది మరణించగా, మరో 188 మంది గాయపడ్డారు. భూ కంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.8 పాయింట్లుగా నమోదయింది. భూ కంప నాభి పది కిలోమీటర్ల లోతున భూమిలో ఉన్నట్లు గుర్తించారు. భూ కంపం తరువాత ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి స్థాయిలో సహాయ పునరావాస చర్యలు చేపట్టాలని చైనా అధ్యక్షుడు సీ జిన్పింగ్ అధికారులను ఆదేశించారు. చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా, సెంట్రల్ మిలిటరీ కమిషన్ చైర్మన్గా జిన్పింగ్ వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. నేపాల్ సరిహద్దుల్లో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. నేపాల్ రాజధాని ఖాట్మండులో భూ కంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.1గా నమోదయింది. ఉదయం 9.05గంటల సమయంలో చైనాలోని టిబెట్ స్వయంప్రతిపత్తి ప్రాంతమైన జిగాజెలోని డింగ్రి కౌంటీ తీవ్రంగా కంపించింది. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93కిలోమీటర్ల దూరంలో లబుచె ప్రాంతంలో భూకంపం సంభవించింది. జిజాంగ్ స్వయంప్రతిపత్తి ప్రాంతంలో లెవెల్ 2 ఎమర్జన్సీ హెచ్చరిక జారీ చేశారు. ఈ భూకంపం తర్వాత టిబెట్ ప్రాంతంలో మరో రెండు ప్రకంపనలు నమోదయ్యాయి. వాటి తీవ్రత 4.7, 4.9గా నమోదైంది. భూకంప కేంద్రం వున్న టిబెట్లో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. శిధిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. ఈ ప్రకంపనల ప్రభావం భారత్పైనా పడింది. పలు ఉత్తరాది రాష్ట్రాల్లో భూమి కంపించింది. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, బీహార్ సహా పలు చోట్ల భూ ప్రకంపనల వార్తలు వెలువడ్డాయి. భూటాన్బీ బంగ్లాదేశ్ల్లో పలు ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాల్సిందిగా చైనా అధ్యక్షుడు సీ జిన్పింగ్ ఆదేశాలు జారీ చేశారు. భూకంప బాధితులకు పంపిణీ చేసేందుకు గానూ 22వేల విపత్తు సహాయక వస్తువులను పంపించారు. శిబిరాలు, కోట్లు, దుప్పట్లు, పరుపులు, ఇంకా ఇతరత్రా అవసరాలకు సంబంధించిన వస్తువులు అందులో వున్నాయి. జిగాజె ప్రాంతం భారత్ సరిహద్దుకు సమీపంలో వుంది. ఇది టిబెట్లోని పవిత్రమైన నగరాల్లో ఒకటిగా భావిస్తారు. దలైలామా తర్వాత స్థానంలోని పంచలామా సాంప్రదాయ స్థానం ఈ ప్రాంతం. డింగ్రీ కౌంటీలోని ట్సోగో టౌన్షిప్లో భూకంప కేంద్రం వుంది. 20కిలోమీటర్ల పరిధిలో 6900మంది ప్రజలు ఇక్కడ వున్నారు. ఈ ప్రాంతంలో 27 గ్రామాలు వున్నాయి.



## పర్యావరణ సమతుల్యత ఉండేలా ఫోర్త్ సిటీ: KLR

### భవిష్యత్ అవసరాల కోసం పెద్ద రోడ్లు, మెట్రోరైలు మహానగరంలో గ్రీన్ ఫార్మా, అంతర్జాతీయ సంస్థలు

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

గ్రామస్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయికి మహేశ్వరం, కందుకూరు మండలాలను తీసుకు పోవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. నాల్గో పట్టణం మహానగరంగా అభివృద్ధి చెంది ఫార్మా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్, అంతర్జాతీయ సంస్థలు కొలువు తీరనున్నాయని కేఎల్ఆర్.. తుక్కుగూడ కార్యాలయంలో తెలిపారు. విపక్షాలు ఆరోపణలు చేస్తున్నట్లు డ్రగ్ తయారీ కాకుండా ప్యాకింగ్, ట్రాన్స్ ఫోర్ట్, అడ్మిన్ స్ట్రేషన్ కార్యాలయాలు మాత్రమే ఉంటాయన్నారు. పర్యావరణహితమైన సంస్థలు, నిర్మాణాలు ఉండేలా తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కిచ్చెన్నగారు చెప్పారు. 320 ఫీట్ల రోడ్డుతో ఈ ప్రాంత రైతుల భూములకు భారీగా విలువ పెరిగి అన్నదాతలు లాభపడతారని లక్ష్మారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. నిపుణుల మాస్టర్ ప్లాన్ ప్రకారం రూపుదిద్దుకునే ఫోర్త్ సిటీలో ఆధునీక విద్య, వైద్యం పక్క దేశాలకు సైతం చికిత్సలు అందించే స్థాయికి తీసుకొస్తామన్నారు. మన ప్రాంత యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి స్థానిక కంపెనీల్లోనే భారీ వేతనలు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి గారు స్కిల్ యూనివర్శిటీకి రూపకల్పన చేశారని KLR గుర్తు చేశారు. భూములు కోల్పోయే రైతులకు అన్ని విధాల న్యాయం, స్థలాలు ఇచ్చి మంచి ప్రతి ఫలం వచ్చేలా చూస్తామని భరోసా ఇచ్చారు కిచ్చెన్న.

## ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ : డెబ్బయి స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి5న ఎన్నికలు జరగనున్నాయి. 8న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్ బీర్ సింగ్ సంధు లతో కలిసి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మంగళవారం నాడిక్కడ విజ్ఞాన్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదలజేశారు. దీని ప్రకారం ఈ నెల 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుంది. నామినేషన్ వేసేందుకు తుది గడువు జనవరి17, నామినేషన్ల పరిశీలన జనవరి 18. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు జనవరి20.



# ప్లేయర్ ఆఫ్ ది మంత్ రేసులో బుమ్రా

టీమ్ఇండియా పేసు గుర్రం జస్‌ప్రీత్ బుమ్రా గతేడాది డిసెంబర్ నెలకు గాను 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' రేసులో నిలిచాడు. పురుషుల విభాగంలో ఐసీసీ తాజాగా విడుదల చేసిన జాబితాలో బుమ్రాతో పాటు ఆసీస్ సారథి పాట్ కమిన్స్, దక్షిణాఫ్రికా పేసర్ డేన్ పీటర్సన్ పోటీలో ఉన్నారు. డిసెంబర్‌లో బుమ్రా 3 టెస్టులాడి 22 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్.. 3 టెస్టులలో 17 వికెట్లు పడగొట్టగా బ్యాట్‌తోనూ విలువైన పరుగులు చేశాడు. సఫారీ బౌలర్ పీటర్సన్ రెండు టెస్టులలో 13 వికెట్లు సాధించాడు.



## బీజీటీ కంటే కివీస్‌తో క్లీన్‌స్వీపే బాధాకరం రోహిత్, కోహ్లీ పుంజుకుంటారు: యువరాజ్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో ఆస్ట్రేలియా చేతిలో 1-3తో సిరీస్ కోల్పోవడం కంటే స్వదేశంలో భారత జట్టు కివీస్ చేతిలో వైట్‌వాష్ అవడమే అత్యంత బాధాకరమని మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ అభిప్రాయపడ్డాడు. బీజీటీ సిరీస్ పరాభవం నేపథ్యంలో యువీ మాట్లాడుతూ.. 'నా వరకైతే స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 0-3తో ఓడటమే అత్యంత బాధాకరం. అది ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు. ఇక ఆసీస్ సిరీస్ విషయానికొస్తే అక్కడ మనం గత రెండు పర్యటనలలో విజయాలు సాధించాం. ఈసారి ఓడిపోయాం' అని అన్నాడు. ఆసీస్ సిరీస్‌లో రోహిత్, కోహ్లీ వైఫల్యాల తర్వాత వారిపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో యువరాజ్ స్పందిస్తూ.. 'మన కాలపు గొప్ప క్రికెటర్లలో రోహిత్, కోహ్లీ తప్పకుండా ఉంటారు. వారిపై చాలా చెడుగా మాట్లాడుతున్నారు. త్వరలోనే వాళ్లిద్దరూ మళ్లీ పుంజుకుంటారన్న నమ్మకం నాకుంది' అని అన్నాడు.

# ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడొద్దు.. ఈసీబీని కోరిన ఇంగ్లండ్ ఎంపీలు



ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీలో ఆఫ్ఘనిస్తాన్‌తో మ్యాచ్ ఆడవద్దు అని ఇంగ్లండ్ రాజకీయవేత్తలు తీర్మానించారు. సుమారు 160 మంది నేతలు ఓ లేఖపై సంతకం చేశారు. మహిళల హక్కులపై ఆంక్షలు విధిస్తున్న తాలిబన్ ప్రభుత్వ ఆగడాలను అడ్డుకునేందుకు ఈ చర్య తీసుకోవాలని రాజకీయవేత్తలు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డును కోరారు. దీనిలో భాగంగానే ఫిబ్రవరి 26వ తేదీన లాహోర్‌లో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లండ్ మధ్య జరిగే మ్యాచ్‌ను బహిష్కరించాలని కోరారు. 2021లో తాలిబన్లు అధికారం దక్కించుకున్న తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళల ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గిపోయిందని, ఐసీసీ రూల్స్‌కు తగినట్లు ఆఫ్ఘన్ క్రికెట్ బోర్డు ఉండడం లేదన్నారు. పురుషుల క్రికెట్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడుతున్న నేపథ్యంలో.. ఆ మ్యాచ్‌ను బహిష్కరించాలని యూకే పార్లమెంట్‌లో తీర్మానించారు. లేబర్ పార్టీ ఎంపీ టోనియా ఆంటోనియాజ్ రాసిన లేఖపై మిగితా ఎంపీలు సంతకం చేశారు. ఈసీబీ చీఫ్ రిచర్డ్ గౌల్డ్‌కు ఆ లేఖను పంపారు.


# రోహిత్, విరాట్‌కు మద్దతు ప్రకటించిన యువరాజ్ సింగ్..!

ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో ఓటమి తర్వాత టీమిండియా ఆటగాళ్లపై మాజీలతో పాటు అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న ఆటగాళ్లకు మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ మద్దతుగా నిలిచాడు. రోహిత్ శర్మ, విరాట్‌పైనే విమర్శలు చేయడం సరికాదన్నారు. గత కొన్ని నెలలుగా టెస్టు ఫార్మాట్‌లో భారత్ ఓడిపోతూ వస్తున్నది. న్యూజిలాండ్‌పై స్వదేశంలో టీమిండియా 0-3 తేడాతో ఘోరంగా పరాజయం పాలైంది. స్వదేశంలో మూడు అంతకంటే ఎక్కువ టెస్టుల్లో భారత్‌కు ఇదే తొలిసారి క్లీన్‌స్వీప్. అదే సమయంలో పదేళ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భారత్ 1-3 తేడాతో ఓటమిపాలైంది. రెండు



సిరీస్‌లో ఓటమికి బ్యాటింగ్‌లో రాణించకపోవడమే కారణమని మాజీలు ఆరోపించారు. ముఖ్యంగా రోహిత్, కోహ్లీని లక్ష్యంగా చేసుకున్నారు. యువరాజ్ మాట్లాడుతూ.. తన వరకైతే న్యూజిలాండ్‌తో టెస్టుల్లో ఓడిపోవడం మరింత బాధాకరమని పేర్కొన్నారు.

# సాగర్‌కు స్వర్ణం



జాతీయ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ లిఫ్టర్ సాగర్ అమృత్‌సింగ్ పసిడి పతకంతో మెరిశాడు. 75కిలోల విభాగంలో పోటీపడ్డ సాగర్ స్కాట్‌లో 50కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 65కిలోలు, డెడ్‌లిఫ్ట్‌లో 130కి, మొత్తంగా 245 కిలోలు ఎత్తి అగ్రస్థానంలో నిలిచాడు. 60శాతానికి పైగా వినికిడి సమస్య ఉన్న సాగర్ ఓపెన్ కేటగిరీలో సత్తాచాటడం విశేషం. స్వర్ణం సాధించిన సాగర్‌ను రాష్ట్ర డబ్ల్యూపీసీ పవర్‌లిఫ్టింగ్ అధ్యక్షురాలు రేఖ అభినందించింది.

## ఏఎఫ్ఐ అధ్యక్షుడిగా బహదూర్ సింగ్



భారత అథ్లెటిక్ సమాఖ్య (ఏఎఫ్ఐ) అధ్యక్షుడిగా మాజీ అథ్లెట్ బహదూర్ సింగ్ సాగూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా సందీప్ మెహతా, స్టాన్లీ జోన్స్ ట్రెజరర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఇక్కడ జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో వారి నియామక ప్రక్రియ పూర్తైంది. సుమ రివాలా స్థానాన్ని బహదూర్ భర్తీ చేయనున్నారు.



# తెలుగులో క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్న బాలీవుడ్ బ్యూటీ వామిక..

వామికా గబ్బి 1993 సెప్టెంబరు 29న చండీగఢ్‌లోని పంజాబీ కుటుంబంలో జన్మించింది. ఆమె తండ్రి గోవర్ధన్ గబ్బి హిందీ, పంజాబీ భాషలలో కవి, రచయిత. అతని కలం పేరు గబ్బి. ఆమె తల్లి రాజ్‌కుమారి టీచర్. ఈ చిన్నది బాలీవుడ్ లో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాలో నటించింది. ప్రస్తుతం తెలుగులో అవకాశాలు అందుకుంటుంది. వామికా గబ్బి ఈ చిన్నదాని పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో తెగ వినిపిస్తుంది. ఈ చిన్నది తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే.. సుధీర్ బాబు హీరోగా నటించిన భలే మంచి రోజు సినిమాలో నటించింది ఈ అమ్మడు. కానీ ఈ సినిమా అంతగా హిట్ కాకపోవడంతో ఈ బ్యూటీకి సరైన క్రేజ్ రాలేదు. ఆ తర్వాత హిందీలోనే వరుస ఆఫర్స్ అందుకుంది.భలే మంచి రోజు సినిమాలో బొద్దుగా కనిపించిన ఈ అమ్మడు ఇప్పుడు షాకింగ్ లుక్ లోకి మారిపోయింది. అంతే కాదు తన అందాలతో కుర్రకారుకు కిర్రెక్కిస్తుంది ఈ అమ్మడు. ఈ ముద్దుగుమ్మ పంజాబీ, హిందీ సినిమాలతో పాటు తెలుగు, మలయాళ సినిమాల్లోనూ నటించింది. ఇక రీసెంట్ గా వరుణ్ ధావన్ ,కీర్తిసురేష్ జంటగా నటించిన బేబీ జాన్ సినిమాలో నటించింది.ఈ మూవీలో ఆమె సెకండ్ హీరోయిన్ గా చేసింది. ఇక ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోనూ ఆఫర్స్ అందుకుంటుంది. అడవి శేష్ నటిస్తున్న గూఢచారి 2 సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది. తాజాగా ఈ సినిమా పోస్టర్ ను రిలీజ్ చేశారు.

# అనిల్ రావిపూడితో మెగాస్టార్ మూవీ.. ముహూర్తం ఫిక్సయినట్లేనా.?



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ఇటీవల వరుస సినిమాలకు ఒకే చెబుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా ఒకే చేసిన మెగాస్టార్ మరో క్రేజీ కాంబోను లైన్‌లో పెడుతున్నాడు. పటాస్, ఎఫ్ 2, ఎఫ్3 సినిమాలతో సూపర్ హిట్‌లు అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో చిరంజీవి ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ సినిమా సంక్రాంతి కానుకగా అధికారికంగా ప్రారంభం కాబోతున్నట్లు తెలుస్తుంది. సినీ ప్రముఖుల సమక్షంలో జనవరి 15న పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూలై నుంచి రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేయనున్నట్లు టాక్. షైన్‌స్క్రీన్స్ సంస్థ నిర్మించనున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ కథానాయకుడిగా నటిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ చిత్రం జనవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇక వశిష్ట దర్శకత్వంలో చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ సినిమా 'విశ్వంభర' వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# బాలీవుడ్ డెబ్యూపై కీర్తి కామెంట్.. ఆ బ్యూటీకి థ్యాంక్స్..

వరుణ్ ధావన్ హీరోగా తెరకెక్కిన బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు సౌత్ బ్యూటీ కీర్తి సురేష్. సౌత్ బ్లాక్ బస్టర్ తెరికి రీమేక్‌గా తెరకెక్కిన బేబీ జాన్ సినిమాను ఒరిజినల్ వర్షన్ దర్శకుడు అట్లీ బాలీవుడ్ లో నిర్మించారు. ఆయన దగ్గర దర్శకత్వశాఖలో పని చేసిన కలీస్ దర్శకత్వం వహించారు. రీసెంట్‌గా రిలీజ్ అయిన బేబీ జాన్ యాక్షన్ ప్రియులను మెప్పించినా... కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో



పెర్ఫామ్ చేయటం లేదు. అయితే బాలీవుడ్ డెబ్యూ విషయంలో కీర్తి సురేష్ మాత్రం చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నారు. నార్త్‌లో తొలి సినిమాను ప్రస్టీజియస్‌గా తీసుకున్న ఈ బ్యూటీ, ఆ సినిమా ప్రమోషన్స్‌లోనూ కీ రోల్ ప్లే చేశారు. పెళ్లి తరువాత వారం రోజులు కూడా బ్రేక్ తీసుకోకుండా పసుపు తాడుతోనే ప్రమోషన్స్‌లో కనిపించారు. దీంతో కీర్తి డెడికేషన్‌కు బాలీవుడ్ జనాలు ఫిదా అయ్యారు. పెర్ఫామెన్స్ విషయంలోనూ బాలీవుడ్ కోసం తన కంఫర్ట్ జోన్‌ను దాటి నటించారు కీర్తి సురేష్. సౌత్‌లో ఎక్కువగా ట్రెడిషనల్ రోల్స్‌లోనే కనిపించిన కీర్తి సురేష్ నార్త్‌లో మాత్రం గ్లామర్ రోల్‌లో అదరగొట్టారు. కథ పరంగా పెద్దగా బోల్డ్ సీన్స్ లేకపోయినా... సాంగ్స్‌లో అదిరిపోయే రేంజ్‌లో గ్లామర్ షో చేశారు కీర్తి. రీసెంట్ ఇంటర్వ్యూలో తన బాలీవుడ్ డెబ్యూ గురించి మాట్లాడిన కీర్తి సురేష్, తనకు నార్త్?లో ఛాన్స్ రావడానికి రీజన్ ఎవరో రివీల్ చేశారు. బాలీవుడ్‌లో తెరి రీమేక్ ప్రపోజల్ వచ్చినప్పుడు ఆ సినిమాలో నటించిన సమంత హిందీ వర్షన్‌కు కీర్తీ సురేష్ పేరును సజెస్ట్ చేశారట. ఈ విషయాన్ని స్వయంగా రివీల్ చేసిన కీర్తి సురేష్ సమంతకు థ్యాంక్స్ చెప్పారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020